THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
DEBATES
[Part II - Proceedings other than Questions and Answers]
OFFICIAL REPORT

Forty first day of the Eleventh Session
of the Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday, the 30th March, 1961

The House met at Half Past Eight of the Clock

[Mr Speaker in the Chair]

QUESTIONS AND ANSWERS

(SEE PART I)

POINT OF INFORMATION

re Consideration of the Anantharamakrishnan Report

మిస్టర్ స్పీకర్ ఇప్పుడు 'ఆంధ్రప్రదేశ్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్' వారి ఫినాన్షియల్ రిపోర్ట్సు సమర్పించు విషయం వుంది

*విద్య, మోటార్ రవాణాశాఖమంత్రి (శ్రీ ఎస్ బి పి పట్టాభిరామారావు) తమ సెలవు ప్రకారం రిపోర్ట్సుకోరకు పంపించాము కాని, నిన్న వైస్-చైర్మన్ గారు వచ్చి, తమదృష్టికి తీసుకురావలసినదిగా ఒక విషయం చెప్పారు అది యింకా ఆడిట్ కాలేదు ఇప్పుడు ఆడిట్ అవుతున్నది అందువలన ఆడిట్ అయి రాగానే—వచ్చే సెషన్‌లో ఫస్టుడేన—

మిస్టర్ స్పీకర్ వచ్చే సెషన్‌లో మొదటిరోజున తీసుకుందాము

Sri S B. P Pattabhirama Rao Thank you, Sir

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య(నర్సాపల్లి) ఈ ఆడిట్‌లో వాళ్ళు ఊరికే అబ్జెక్షన్సు పెట్టడం, వీరు జవాబు వ్రాయకుండా ఊరుకోవడం — అందువలన delay జరుగుతూ ఉంటుంది అందువలన అది రావడానికి కనీసం మూడు, నాలుగు నెలలయినా పడుతుంది కనుక తమరు యీ విషయాన్ని తిరిగి ఆలోచించి, ఆడిట్ అయ్యేవరకు ఆగడం కాకుండా, మొదట వారు పంపిన finan-

cial statement మేము discuss చేయడానికి అవకాశం కల్పించవలసినదిగా కోరుతున్నాను

మిస్టర్ స్పీకర్ Next session లో మొదటిరోజున అది తీసుకుంచాము, ఏ stage లో వున్నాసరే.

*శ్రీ పి సుందరయ్య (గన్నవరం) వచ్చే సెషన్‌లో గవర్నరుగారి స్పీచ్ వుంటుంది దానిపై మేము చర్చ జరుపవలసి వుంటుంది

మిస్టర్ స్పీకర్ ఇది మామూలు విషయంకాదు 60 లక్షలు పోతుంది అంటున్నారు పబ్లిక్ ఎక్కౌంట్సువారు విచారించవలసిన విషయంగా వుందది తక్కువ వ్యవహారమేమికాదు అందువలన వచ్చేసెషన్‌లో మొదటిరోజునే దీనిని తీసుకుంచాము గవర్నరు స్పీచ్‌పై మామూలుగా, బడ్జెటుమీదవలె డిస్కషన్ వుంటుంది ఇది లక్షలకు సంబంధించిన వ్యవహారం దీనిని మనం తప్పక పరిశీలించాలి

CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

re Transfering Minor Irrigation Works to the Control of Zilla Parishads and Panchayat Samithis

మిస్టర్ స్పీకర్ శ్రీ లక్ష్మణదాసుగారు రూలు 74 క్రింద ఒకవిషయాన్ని తెలియజేశారు దానినిగూర్చి వారు తెలియజేయవచ్చు

*శ్రీ యల్ లక్ష్మణదాసు (పాతపట్నం–జనరల్) అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన విషయం ఎందుకంటే యిది fundamental right కే భంగం కలిగించే విధంగా వుంది యిది

మైనరు యిర్రిగేషన్ పనులు చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై వుంది మార్చి 81 వ తేదీవరకు రెవిన్యూ శాఖవారు చూస్తూ, తరువాత ఏప్రిల్ మొదటి తేదీనుండి పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తులకు అప్పజెప్పవలయునని నుకుంటున్నారు అయితే మొదటి మూడు మాసాలు పనులులేవు జనవరిలో వర్షాలవల్ల ఏపనీ సాగదు ముఖ్యముగా జమీందారీ ప్రాంతములో ఈ మైనర్ యిర్రిగేషన్ కార్యక్రమాలకు సంబంధించి, రెవిన్యూ వారికేమి వున్నాయి, పి డబ్ల్యు డి వారికేమి వున్నాయి, అనేది తేలకుండా వున్న యీ సమయములో పంచాయితీ సమితులకు, జిల్లా పరిషత్తులకు యీ కార్యక్రమములు

అప్పజెప్పడం వలన యివి పూర్తిగా దెబ్బతినే ప్రమాదమున్నది అందువలన మన రైతాంగానికి విపరీతమైన నష్టము కలుగుతుంది దానిని తిరిగి భరించ వలసిన, భర్తీ చేయవలసిన బాధ్యత ప్రభుత్వముపై పడుతుంది కనుక నేను ప్రభుత్వాన్ని యీ కార్యక్రమం జూన్ 30 వ తేదీనుండి వారికి యిచ్చే విధంగా యోచించవలసినదిగా, అందుకు తీవ్రమైన చర్య తీసుకోవలసినదిగా కోరు తున్నాను

*ప్లానింగు, స్థానిక స్వపరిపాలన శాఖలమంత్రి (శ్రీ పి రంగారెడ్డి) ఈ మైనర్ యిర్రిగేషన్ కార్యక్రమాలు పంచాయితీ సమితులకు, జిల్లా పరిషత్తులకు అప్పగించాలనే నిర్ణయం 1960, ఆగస్టు మాసములోనే తీసుకొనడం జరిగింది కాని, తరువాత మన రాష్ట్రములో అక్కడక్కడ ఈ పరిస్థితులు ఏర్పడినవి, అందువలన అప్పుడు దానిని నిలుపుదల చేయవలసి వచ్చింది తిరిగి—1-4-61 నుండి తీసుకొనవలయునని ఉత్తర్వులు జనవరి నెలలోనే పంపించడం జరిగింది ఆ విధంగా ఆ కార్యక్రమం పంచాయితీ సమితులకు, జిల్లా పరిషత్తులకు అప్ప గించబడుతుంది అంతేగాక 61-62 సంవత్సరములో ఏ ఏ మైనర్ యిర్రిగేషన్ వర్క్స్ తీసుకొనవలయును, అనే వాటికి సంబంధించిన **proposals** పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తులనుండి తెప్పించి, కలెక్టర్సుతో నిర్ణయించి, యీ పను లలో ఇటువంటి జాప్యం జరుగకుండా—యిదివరకు జరుగుతున్న విధముగానే యిప్పుడు కూడా జరిగే విధంగా—చేయవలసినదిగా జనవరి మొదటి వారము లోనే స్పష్టమైన ఉత్తర్వులు పంపించడం జరిగింది

1-4-1961 నుంచి మైనరు ఇరిగేషను పనులు పంచాయితీ సమితులకు, జిల్లాపరిషత్తులకు అప్పచెప్పబడుతున్నాయి 1961-62 సం లో ఏయే **works** తీసుకోవాలని జిల్లాపరిషత్తులు, పంచాయతీ సమితులు అనుకొంటాయో ఆ **proposals** అన్నీ తెప్పించుకొని **RDO** లకు కలక్టరులకు, ఎటువంటి జాప్యాలు లేకుండా నిర్ణయాలు తీసుకొని పనిచేయించాలని యిందులో చెప్పడం జరిగింది 1-4-61 కు ముందు ఏవిధంగా జరుగుతున్నాయో అదేవిధంగా ఆ కార్యక్రమాలు జరుగుతున్నట్లు ఏర్పాటు చేశాము, ఈ విధంగా జనవరి మొదటి వారంలోనే విస్పష్టమైన ఉత్తరువులు పంపించడం జరిగింది చాల జిల్లాలలో కలెక్టరులు చర్యలు తీసుకున్నారు **Estimates** కూడ సేకరించారు అందువల్ల 1961—62 కి correct గా ఎంత **allotment** ఉన్నదో చెప్పకపోయినప్పటికి 60-61 లో ఉన్న **allotment** ను **basis** గా తీసుకొని **works take up** చేయాలని చెప్పాము అందువల్ల "ఇంతవరకు ఎటువంటి చర్య తీసుకోలేదు,

హాత్తుగా 1-4-61 నుంచి మార్చబడుతున్నాయి, అప్పుడు పని ప్రారంభిస్తే యీ రెండుమాసాలు పోతుంది కనుక, వర్షాకాలంలో పనిజరుగదు" అని చెప్పే వాదనకు ఏమాత్రమూ ఆస్కారము లేదు ఆ పనులు ఏమాత్రం కుంటుపడకుండా జరుగుతాయనే విశ్వాసాన్ని నేను గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను

re Slow execution of the Nagarjunasagar Canal Works

*శ్రీ బి శ్రీరామమూర్తి (విజయనగరం) అధ్యక్షా, నాగార్జునసాగర్ కాలవపని చాల మందకొడిగా జరుగుతోందని పత్రికలలో వార్త వచ్చింది సామాన్యంగా 50 వేలమంది కార్మికులు పనిచేసేచోట ప్రస్తుతం 10 వేలమంది కార్మికులు మాత్రమే పనిచేయడం జరుగుతోందని తెలుస్తోంది దీనికి కారణం ఆపాదించబడింది Rates తక్కువగా ఉన్నాయని, గిట్టుబాటు కాని కారణంగా contractors కూడ tenders పెట్టడం లేదని Bills payment విషయంలో ఆలస్యం జరుగుతోందని repeated గా notifications ఇచ్చినా tenders refuse చేస్తున్నారని తెలుస్తోంది పరిస్థితి చాల విపరీతంగా ఉన్నది నాగార్జున సాగర్ పని కుంటుపడకుండా జరగడం అవసరం కాబట్టి ఇది సత్వరంగా జరపడానికి దీనికి సంబంధించిన వివరాలను మంత్రిగారు దయచేసి తెలియజేస్తారా?

*పబ్లిక్ వర్క్స్ శాఖామంత్రి (శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు) డిపార్టుమెంటునుంచి సుదీర్ఘమైన statement వచ్చింది ఈ సభయొక్క అమూల్యమైన సమయమును ఎక్కువగా తీసుకోవడంకంటే దీనిని సభావేదికమీద ఉంచడము మంచిదనుకొంటున్నాను

మిస్టర్ స్పీకర్ అందులోని ముఖ్యమైన సంగతి చెప్పగలరా?

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు అది నేను చూచాను మొత్తం statement అంతా Table పై పెట్టడం మంచిదనుకొంటున్నాను

మిస్టర్ స్పీకర్ గౌరవసభ్యులకు ప్రత్యేకంగా ఒక కాపీ ఇచ్చి Table మీదకూడ పెట్టండి

re. Famine Conditions in Anantapur District.

*శ్రీ పి రామాచార్లు (ధర్మవరం - జనరల్) అధ్యక్షా, అనంతపురం జిల్లాలో కరువు వున్నసంగతి అందరికీ తెలుసు కల్యాణదుర్గం చాల బీద ప్రాంతం కరువుతో బాధపడుతున్నారు ఉరవకొండ ప్రాంతంలోకూడ ఇదే పరిస్థితి వున్నది ఇదివరకు 5 సంవత్సరాలలో 1, 2 సంవత్సరాలు కరువు

వచ్చేది ఇప్పుడు మూడు సంవత్సరాలనుంచీ వరుసగా కరువు వున్నది చాల మంది అక్కడనుంచి ఇతరచోట్లకు వెళ్ళిపోతున్నారు పశువులకుకూడ మేత కరువై కష్టంగా వున్నది రైతులు విత్తనాలు వేసుకున్నారు పండలేదు విత్తనంకూడ పోయింది త్రాగడానికి మంచినీళ్లు లేవు నిరుద్యోగం జాస్తిగ వున్నది రోడ్డు పనులు చేస్తున్నమాట వాస్తవమే శాంక్షను చేయడం జరుగుతోంది మంచినీళ్ళు త్రాగడానికి బొక్కెనలుంటాయి వర్షపునీరు నిల్వచేయడానికి గుంతలు తీసుకుంటారు రోడ్డుపనులు చేయిస్తే బాగుంటుంది, లేకపోతే ప్రమాదమని ప్రభుత్వంవారి దృష్టికి తెస్తున్నాను

*శ్రీ ఎన్ సి శేషాద్రి అధ్యక్షా, నేను అనంతపురంజిల్లా గురించి ఇచ్చాను ఒక్క రాయదుర్గంలోనే కాదు మొత్తం అనంతపురం జిల్లాలోనే కరువు పరిస్థితులున్నాయి ప్రశ్నోత్తరాల సమయంలోను, బడ్జటు చర్చలలోను కూడ యీ విషయం మంత్రిగారి దృష్టికి తేవడం జరుగుతోంది తక్కావీ అప్పుల arrears postpone చేయాలని మంత్రిగారి దృష్టికి తెచ్చాము Land Revenue postpone చేయలేదా అనే విషయం consider చేసి నిర్ణయం తీసుకునేదాకా తక్కావీ అప్పుల arrears వసూలు చేయకూడదని జిల్లా కలెక్టరులకు ఉత్తరువులు పంపించామని నిన్న ప్రశ్నల సందర్భములో మంత్రిగారు చెప్పారు కాని అక్కడ actual గా 2, 3 సంవత్సరాలనుంచి accounts finalise కాకపోయిన మూలంగా తక్కావీలోను మాత్రమేకాక క్రిందటి సంవత్సరానిదీ అంతకుముందు సంవత్సరానిదీ ల్యాండు రెవిన్యూ అంతా ఇవ్వాలని 3, 4 సంవత్సరాలది cotton cess ఇవ్వాలని బలవంతం చేస్తున్నారు శాశ్వత కరువు పనులు ఏర్పాటు చేశామని మంత్రిగారు చెబుతున్నారు కర్నూలు జిల్లా పరిషత్తువారు 50% contribution యిచ్చారు కాబట్టి అన్నిచోట్లకూడ యివ్వాలని ప్రస్తావనచేయడం జరిగింది రెవిన్యూమంత్రిగారు contribution లేకుండావే కలెక్టరులకు ఉచితమనితోచిన పనులను start చేయవచ్చునని policy statement చేశారు. మంత్రిగారు యీవిధంగా చెప్పినప్పటికీ contribution లేకుండా ఏ work కూడ start చేయడంలేదు ఇది చాల అన్యాయం కరువుపనులు ప్రారంభించినచోట contribution కావాలని insist చేయడం చాల అన్యాయం కాబట్టి రెవిన్యూమంత్రిగారు కరువు ప్రాంతంలోని పనులకు contribution వసూలు చేయకూడదని జిల్లాకలెక్టరులకు ఖచ్చితమైన ఉత్తరువులు పంపించాలని నేను కోరుతున్నాను

*ఉపముఖ్యమంత్రి (శ్రీ కె వి రంగారెడ్డి) అధ్యక్షా, అనంతపురంజిల్లా 4 సంవత్సరాలనుంచి అనావృష్టి పరిస్థితులకు గురైవున్నది ఈసంవత్సరం అన్ని తాలూకాలలోను అనావృష్టి పరిస్థితులు ఏర్పడినవి జిల్లా మొత్తంపైన యీ సంవత్సరం 885 గ్రామాలలో పంటలు నష్టమైనవి కల్యాణదుర్గం తాలూకాలోకూడా 4 ఫసలీలనుంచి అంటే (86) వ ఫసలీనుంచి అనావృష్టి పరిస్థితులు ఉన్నవి ఆ తాలూకాలోని అన్ని గ్రామాలలోను పంటలు దెబ్బతిన్నవి

రిలీఫ్ పనులు అనావృష్టి ప్రాంతాలలో రిలీఫ్ పనులు జరిపించుటకు గాను సెప్టెంబరు నెలాఖరువరకు 8,50,000 రూపాయలు మంజూరు చేయడమైనది జిల్లాలో 82 రోడ్డుపనులు ప్రారంభించబడినవి ఆపనులు జరిపించుటకు గాను అదనపుఖర్చు 6 50,000 యిటీవలనే మంజూరు చేయడమైనది ఈవిధంగా 15 లక్షలు మంజూరు చేయడమైనది, కల్యాణదుర్గం తాలూకాలో 14 రోడ్డు పనులు ఏర్పాటు కాబడినవి వీటికి estimate కాబడినఖర్చు 4 25,100

మైనరు ఇరిగేషను పనులు అనావృష్టి ప్రాంతాలలో మైనరు ఇరిగేషను పనులు విరివిగా సాగించుటకు గాను అనంతపురం జిల్లాకు ప్రత్యేకంగా ఒక లక్ష రూపాయలు అదనంగా కేటాయింపు చేయడమైనది ఖర్చు తప్పిలు యింకా పూర్తిగా చేరలేదు

తక్కావీ రుణాలు అనావృష్టి ప్రాంతాలలో తక్కావీ రుణాలు విరివిగా శాంక్షను చేయుటకుగాను అనంతపురం జిల్లాకు ప్రత్యేకంగా 8 లక్షల రూపాయలు అదనం కేటాయింపు చేయడమైనది ఖర్చు తప్పిళ్లు యింకా పూర్తిగా చేరలేదు

మంచినీళ్ళ కొరత కొరత ప్రాంతాలలో మంచినీటి బావుల repairsకు గాను subsidy బట్వాడ చేయుటకై ఒక లక్ష రూపాయలు కేటాయింపు చేయడమైనది జిల్లా కలెక్టరు నుండి వచ్చిన రిపోర్టు ప్రకారం కల్యాణదుర్గం తాలూకాలో మంచినీటి కొరత సూచనలు లేవు,

కొత్త బావులు అనావృష్టి ప్రాంతాలలో రెండు వేల కొత్త బావులు నిర్మించుటకు సబ్సిడీ బట్వాడా చేసే నిమిత్తం 15 లక్షల రూపాయలిచ్చుటకు కేటాయింపు చేయడమైనది ఖర్చు తప్పిళ్ళు యింకా పూర్తిగా రాలేదు

పంటలు నష్టంచెందిన గ్రామాలలో భూమిశిస్తు వసూలును నిలుపుదల చేస్తూ కలెక్టర్లు ఉత్తరువులు యిచ్చారు తక్కావీరుణాల వసూలును ఒక సంవత్సరంవరకు నిలుపుదల చేయడానికి ప్రతిపాదనలు వచ్చినవి ఇవి ప్రభుత్వము

వారి పరిశీలనలో ఉన్నవి త్వరలో ఉత్తరువులు జారిచేయబడును రిలీఫుపనుల విషయంలో కంట్రిబ్యూషను నిర్బంధంగా వసూలు చేయవలెనని ప్రభుత్వము వారు ఉత్తరువులు యివ్వలేదు కొరతప్రాంతంలో పనులు నిర్వహించవలసిన పరిస్థితులు ఉన్నయెడల పూర్తిఖర్చు ప్రభుత్వమే భరించి రిలీఫుపనులు ఏర్పాటు చేయడమగును పంచాయతీసమితులు గాని, జిల్లాపరిషత్తులు గాని విరాళముగా కంట్రిబ్యూషను యిచ్చినయెడల వసూలు చేయడమగును అనంతపురంజిల్లాలో ప్రవేశపెట్టబడిన రిలీఫ్ పనులు అన్నియు పూర్తిఖర్చు ప్రభుత్వమే భరించి కంట్రిబ్యూషను వసూలు చేయలేదు అనంతపురంజిల్లాలో రిలీఫుపనులకు 1960-61 లో 15 లక్షల రూపాయలు మంజూరు చేయడమైనది అన్ని జిల్లాలపైకి ఈ జిల్లాకు ఎక్కువ మొత్తం మంజూరు చేయడమైనది

BUSINESS OF THE HOUSE

*శ్రీ టి జి తిమ్మయ్యశెట్టి (కోసిగి) అధ్యక్షా, ఆదోనితాలూకాగురించి షార్టునోటీసు ప్రశ్న యిచ్చాను

మినిస్టర్ స్పీకర్ మంత్రిగారికి పంపిస్తాం వారు రెడీగాఉంటేనే వస్తుంది ఇంక యిప్పుడు ఏమి చేయడానికి వీలులేదు

CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

re Delay in granting scholarships to Harijan students

*శ్రీ జి. నాగేశ్వరరావు (రాజోల్-రిజర్వుడ్) అధ్యక్షా, విద్యార్థులకు స్కాలర్షిప్పులు యిచ్చే విషయంలో ఆంధ్రా ఏరియాలో వెనుకబడిన తరగతులకు హరిజనులకు రాష్ట్ర రెసిడెన్షియల్ స్కాలర్షిప్పు యిచ్చే విధానం అవలంబిస్తున్నారు అదే విధానాన్ని తెలంగాణా ఏరియాలో వెనుకబడిన తరగతులకు హరిజనులకు యివ్వడంలో అవలంబించడంలేదు దీనివల్ల యీ సంవత్సరం యించుమించు 18 వేలమంది వెనుకబడిన తరగతుల విద్యార్థులకు హరిజన విద్యార్థులకు తెలంగాణాలో ఉన్నవారికి రాష్ట్ర ప్రభుత్వం యొక్క స్కాలరు షిప్పులు ముట్టలేదు ఎందుచేతనంటే ఆ ప్రొవిజను అప్లయిచేయకపోవడంవల్ల సుమారు 18 వేలమంది విద్యార్థులు నష్టపడ్డారు సెంట్రల్ స్కాలర్షిప్పు డబ్బు లేకపోవడంవల్ల ఆంధ్ర ఏరియాకి స్టేటుగవర్నమెంటు స్కాలర్షిప్పు యిచ్చారు అదే ప్రొవిజను యిక్కడ లేకపోవడంవల్ల సుమారు 18 వేలమంది విద్యార్థులు సఫరయ్యారు వచ్చే సంవత్సరం 61-62 లో నయినా ఆంధ్రలో అవలంబించిన

పద్ధతిని తెలంగాణాలో అవలంబిస్తే వెనుకబడిన తరగతులకు హరిజనులకు రాష్ట్ర రెసిడెన్షియల్ స్కాలర్షిప్పు ముట్టడానికి అవకాశముంది అందరికీ సెంట్రల్ గవర్నమెంటు యిచ్చే డబ్బు సరిపోదు స్టేటు గవర్నమెంటు కూడా ఆంధ్రలో యిచ్చినట్లు తెలంగాణాలో వెనుకబడిన తరగతుల హరిజనుల విద్యార్థులకు రెసిడెన్షియల్ స్కాలర్షిప్పు యిచ్చే విధానం అవలంబించాలని కోరుతున్నాను ఆ విధంగా అవలంబించకపోతే తెలంగాణా విద్యార్థులపట్ల కొంత అన్యాయం చేసినవారం అవుతాము సమానంగా న్యాయం జరిగేటట్లు మంత్రి గారు ఆలోచించాలని కోరుతున్నాను

The Minister for Social Welfare (*Smt. Masooma Begum*) Mr Speaker, Sir, With reference to the Call Attention motion given notice of by Sri G Nageswara Rao, the following communities are eligible for grant of scholarships and other aids in the Telangana area.

Scheduled castes, Scheduled Tribes, Harijan Christians, Backward Classes and ex-criminal tribes.

Scholarships non-residential to the Scheduled Caste students in the Telengana area are sanctioned from Class 2 to 12 at the following rates

Class 2	Rs 4
Class 3	Rs 6
Class 4	Rs. 8
Class 5	Rs 10
Class 6 to 8	Rs 30
Class 9 to 12	Rs 60

Scholarships to the Scheduled caste students at the above rates are paid as a measure of encouragement and inducement to send the children to schools The scheduled caste students are not charged any fees except special fees which are very nominal and the Government is considering now to even forego that

Then, the backward class and denotified tribes and harijan convert students are eligible for non-residential scholarships and the following rates of scholarship grants to candidates belonging to these classes at all stages of education in the Telangana area are

Primary class students	Rs 5

Lower and secondary class students	Rs. 7 for 10 months
College students	Rs. 10 for 10 months

The above concessions are being continued even after the formation of Andhra Pradesh

I may add here, Sir, that in the erstwhile Hyderabad State only non residential scholarships were granted and no residential scholarships were granted as that system was not in vogue. In view of the fact that the scheduled caste students of Telangana area are still backward when compared with their counterparts in Andhra area, it was considered necessary that a uniform set of rules and procedure on the lines of residential and non-residential scholarships be adopted in the entire Andhra Pradesh as it would greatly facilitate the educational advancement of scheduled caste students of the Telangana area

The Director of Social Welfare reported in May 1959 that an additional amount of Rs. 18 lakhs will be required for the purpose. As the additional expenditure involved was too high and as it was considered that statusquo might be maintained, the question of introducing an uniform procedure in the matter disbursement of scholarships and other aids in the Andhra and Telangana regions was deferred and orders were accordingly issued in G. O Ms No 2808, Education, dated 24-8-1959

re Lack of proper facilities for the quick transport of coal from Singareni collieries.

*(శ్రీ జి యల్లమందా రెడ్డి (కనిగిరి) అధ్యక్షా ! సింగరేణి కాలిరీస్‌లో సక్రమంగా ట్రాన్స్‌పోర్టు ఫెసిలిటీస్ లేనందువల్ల గుట్టలుగా బొగ్గు పడిఉంది ఫ్యాక్టరీలకు కావలసిన బొగ్గు సప్లయి లేకుండా యిబ్బంది పడుతున్న విషయం తెలిసినదే, ఒక ప్రక్కన వరంగల్లు ఫ్యాక్టరీలో సిరామిక్ ఫ్యాక్టరీలు చాల వరకు బొగ్గులేక ఆపబడటం రెండో ప్రక్కన మన రాష్ట్రంలో ఉత్పత్తి అయే బొగ్గుకు సక్రమమైన ట్రాన్స్‌పోర్టు ఫెసిలిటీస్ ఆలోకేషన్ లేకపోవడం చాల అనార్కిక్‌గా జరుగుతోంది దీనివల్ల చాలా అక్యూములేటు కావడం కొంత

మంది వర్కర్సును రిక్రూట్ చేసే పరిస్థితి రావడం తెలుస్తోంది తొందరగా మన ప్రభుత్వం గట్టి చర్య తీసుకోవాలని కోరుతున్నాను

పోతే ఈలోపల Central Commissioner for Coal వచ్చారని తెలుస్తోంది వచ్చినపుడు ఇందుకు సంబంధించిన వారినందరిని పిలిపించి విచారించారని తెలుస్తోంది నాకు తెలిసినంతవరకు వర్జీనియా బొగ్గుకు growersకు కావలిసిన బొగ్గు విషయంలో సరిగా సమాధానం చెప్పలేదని తెలుస్తోంది మన అవసరాలకు కావలసిన బొగ్గును తెప్పించడంలోను మన రాష్ట్రంనుంచి ఇతర ప్రాంతాలకు పంపించడంలోను సరియైన విధానం అవలంబించేటట్లు ప్రభుత్వంవారు చర్య తీసుకుంటారని కార్మికులు ఏమాత్రం retrench కాకుండా చూస్తారని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను

*ముఖ్యమంత్రి (శ్రీ డి సంజీవయ్య) అధ్యక్షా, శ్రీ యల్లమందారెడ్డి గారు సెలవిచ్చినట్లు, అజాంజాహిమల్లు, గూడూరులోని సిరమిక్సు కొంత కాలం బొగ్గులేని కారణంచేత మూసివేయబడ్డాయి అదేరకంగా కొన్ని పరిశ్రమలు దెబ్బతిన్నాయి Coal Controller గారు అని Calcutta లో ఉన్నారు ఆయనను పిలిపించాము ఆయనతో సంప్రదింపులు జరిపాము అదే సందర్భంలో సింగరేణిలోని వేగన్లకొరత మూలంగా ఉంటున్న లేనిపోని ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకురావడం జరిగింది అక్కడ ప్రొడక్షన్‌లో కూడా కొంత నష్టం జరిగింది సింగరేణిలో దాదాపు 15 వందల టన్నుల ప్రొడక్షన్ loss వచ్చింది Workers కు ఏమీ unemployment వచ్చే పరిస్థితి రాలేదు అటువంటివి రాకుండా ప్రయత్నం చేస్తోంది ప్రభుత్వం ఈ వేగన్ల అలాట్‌మెంటు వ్యవహారం కష్టంగానే ఉంది క్రొత్తగూడెమునకు సంబంధించి, డిసెంబరు మాసములో కావలసిన వాగన్లు 5705 అయితే, వారు సప్లయిచేసినది 4325 - అంటే 1380 short అన్నమాట అదేరకంగా కొండూరుకు సంబంధించి 4097 వాగెన్లు కావలసివస్తే, 8740 మాత్రమే ఇచ్చారు - 357 కొరత అదే రకంగా, ఎల్లందుకు సంబంధించి, 1604 వాగెన్లు కావాలని కోరితే 1319 వాగెన్లు మాత్రమే సరఫరా చేసారు - 285 కొరత అంటే, total చూస్తే, మొత్తం 11,406 వాగెన్లు కావాలంటే 9,884 వాగెన్లు మాత్రమే సరఫరా చేశారు. అంటే 2022 వాగెన్లు కొరత అన్నమాట ఇవి డిసెంబరు 1960 కి సంబంధించిన లెక్కలు. 1961 జనవరికి తీసుకునిచూస్తే, total లో 10,797 వాగెన్లు కావాలంటే 9176 వాగెన్లు సరఫరా చేశారు అంటే 1621 వాగన్లు

కొరత అన్నమాట ఫిబ్రవరి ఆఖరులో చూస్తే, 10,642 వాగెన్లు కావాలంటే 9,408 మాత్రమే సరఫరా చేసారు అంటే 1234 కొరత ఈ విషయాలన్నీ Coal Controller 28-2-61 న హైదరాబాదు వచ్చినసందర్భంలో ఆయనతో నేనుకూడా మాట్లాడాను మన ఉద్యోగులు మాట్లాడారు దీని ఫలితంగా వారు ఇచ్చిన హామీ ఏమిటంటే - collieries కు సంబంధించి ప్రతి ఆదివారం 150 వాగెన్లు, మిగతా రోజులలో రోజుకు 405 వాగెన్లు తప్పకుండా సరఫరా చేస్తామని చెప్పారు ఆరకంగా నేను లెక్కలువేసిచూస్తే, నెలకు 10,820 వాగెన్లు సరఫరా చేస్తామని వాగ్దానం ఇచ్చారు దాని ప్రకారంగా ఎటువంటి ఇబ్బంది లేకుండా సక్రమంగా జరుగగలదని బొగ్గు కొరతవల్ల ఫాక్టరీలు ఆగకుండా ప్రభుత్వం చూస్తుందని, అంతే కాకుండా సింగరేణిలోను, కాండూరులోను, ఎల్లందులోను బొగ్గుగనులలో పనిచేసే కార్మికులకు నిరుద్యోగం రాకుండా ప్రభుత్వము చూస్తుందని హామీ ఇస్తున్నాను పొగాకుకు సంబంధించి బొగ్గు సరిగా సరఫరా చేయడము లేదని చెప్పారు ఆ విషయము ఆలోచించి పొగాకు రైతులకు curing కు drying కు కావలసిన బొగ్గును సరఫరా చేయించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని మనవి చేస్తున్నాను

BUSINESS OF THE HOUSE

మిస్టర్ స్పీకర్ రూలు 74 క్రింద నా దగ్గర ఏమీ లేవు Displaced persons కు సంబంధించి ఒకటి ఉంది అది మళ్ళీసారికి వాయిదా వేశాను, ఇంకేమీ లేనట్లే రామచంద్రరావుగారి ప్రివిలేజి మోషన్, సర్వీస్ కమిషన్ రిపోర్టు ఉన్నది ఉన్నట్లు సభముందు పెట్టలేదని ఒకటి యిచ్చారు అదికూడ మళ్ళీసారికే వాయిదా వేస్తున్నాను ఎప్పుడో జరిగింది, తొందర ఏమివుంది, నోటీసు ఇస్తాము Next time ఆ రోజున రామచంద్రారావుగారు సభలో ఉండండి

STATEMENT BY THE HON MINISTER FOR SMALL SCALE INDUSTRIES AND EXCISE (SRI KONDA LAXMAN BAPUJI)

re Land near Secretariat buildings

******The Minister for Small Scale Industries and Excise* (*Sri K. Laxman Bapuji*) Mr. Speaker, Sir, The Leader of the Opposition made certain allegations on the Floor of the Assembly with regard to the land adjacent to the Secretariat buildings. These

allegations are mainly concerned to me Therefore, with your permission, Sir, I beg to make the following statement.

As per the Revenue, Atiyat and Land Settlement records, there has been a Maktha known as "Maktha-Naimathulla Shaw" in Kairathabad village. Long ago, perhaps, about 80 years back, it seems the great grandfather of one Mr Nooruddin, the present Maktedar, had alienated certain portion of Maktha land to the father of present Shawpurji, i e. Rashid Shawpurji Chenoy. In this connection, Sri Shawpurji claimed to be the owner of the land situated in the north of the present Shawpurwadi This Shawpurwadi is in the South of the Secretariat—Tank Bund Road. Many a time, many claims and counter claims were made against each other by these parties before the Government authorities Some of such decisions are claimed to be of judicial nature and having judicial effect. Perhaps the last decision was given in this connection by the Collector in the year 1353 Fasli, i e 1944 A D Stating that in the year 1944 the Government authorities evicted him from the land situated in the north of the Road and gave possession of the same to the Maktedar, Sri Shawpurji filed a suit in the City Civil Court a gainst the Government, Makthedar and the other occupants, in 1955

During Sri Sir Mirza Ismail's Premiership, the then Government notified for the acquisition of this land showing it to be the land of the Makthedar But in 1952 the successor Government has withdrawn the said notification stating that it was not required for any public purpose

Entering into an agreement for perpetual lease, I got certain portion of the land from the Makthedar on 28-11-1954. Prior to me some persons had already got few plots from the Makthedar alienated in their names. With the permission of the Hyderabad Municipal Corporation, I constructed a tin shed and raised some fencing in 1956, and, thereafter, while preparing to construct a residential building Shri Shawpurji got in-aunction orders from the Court in the case referred to jbove. On 11-12-57 with the permission of the court

the Makthedar executed a regular legal and registered perpetual lease deed in my favour. I requested the court that the court may permit for construction of building on the condition that if I lose the case I shall forego the building without any claim or compensation for the construction and the building will be left for the plaintiff if he succeeds in the case On this, the court permitted me for the construction of a building subject to the above condition Aggrieved by this order, Shri Shawpurji moved the High Court in appeal which was dismissed. Thus, with the permission of the court, I constructed the building and occupied the same on 27-2-1959.

Earlier to this, i e , in the year 1958, the Government wanted to acquire the land situated in between Fisheries and the present Secretariate buildings A negligible portion (i e , few yards) of my plot also was included in this land which is to be acquired The occupants of the land were summoned by the Land Acquisition Officer While the acquisition proceedings were pending, it was heard that the Collector reported to the Government that this land is Government land Neither the Makthedar or his transferees nor the said Shawpurji was given any opportunity to submit their objections. It is understood that the Makthedar had submitted the petitions in this regard to the concerned officers and when he did not get any response from them, a petition, or petitions were filed before the concerned Minister, i e , Deputy Chief Minister, who, it seems, ordered the Collector to hear the petitioner and dispose of the petition.

At no time, I, and, as far as I know, any of the other occupants of the land have objected to the acquisition of the land for the purpose of the Secretariat buildings or any other public purposes. I had only told my other colleagues of the Cabinet that this land is in dispute and under litigation in the Court of law, wherein the Government is also a party as First Defendant I disclosed the fact of said litigation to my colleagues only after the Cabinet took a final decision to construct the Secretariat Buildings on the other side of the Tank. It may be noted that all the Ministers have visited the different sites including the site adjacent

to the Secretariat and taking into consideration the experts' opinions and also the future expansion of the city and other relevant matters, the Cabinet took the decision to construct the Secretariat Buildings at the site referred to above

The Leader of the Opposition party, before making any statement attributing motives to me and the other Ministers on the floor of the Assembly could have easily ascertained from me the facts and the exact position of the matter I am sorry to state that such courtesy is lacking As the case is pending in the court of law, any allegation of encroachment in the land or discussion on this matter is subjudice

I have given the factual position in a quite bries way. Anybody interested to know further details if assured of my fullest co-operation.

I will leave the matter for the public in general and the Hon'ble Members of the House in particular to judge how far the statement of the Leader of the Opposition is based on facts and fairness

Mr Speaker We shall not discuss it any further now. There is an end of the matter

అంతేకాదు ఇది complicated matter పోతే బిల్డింగు అంతా పోతుందికదా !

శ్రీ పి సుందరయ్య అది Sub-judice అన్నట్లయితే వారు "మాకుమాక్కువుంద"ని శలవిచ్చారు వారు ఇప్పుడు చెప్పినదానిలో ఒక విచిత్రమైన fact వుంది కోర్టు తగాదాలో వున్న భూమిమీద "నువ్వు ఇల్లుకట్టుకో, తరువాత ఏదయినా చేస్తాము" అంటే ఆ condition కు అంగీకరించి ఇల్లు కట్టుకొన్నారట ఆ కోర్టు అలాంటి తీర్మానము చేసిందంటే నమ్మేదానికి అసంభవముగా వుంది How can a Court .

Sri K. Lakshman Bapuji Even the High Court upheld that one. It is strange to say.

మిష్టర్ స్పీకర్ దానిని మనము ఏమి చేయగలుగుతాము?

శ్రీ పి సుందరయ్య హైకోర్టుకు పూర్ జీ వెళ్ళారు Pending గా వున్నదానికి క్రిందికోర్టు permission ఇచ్చిందని, ఇల్లు కట్టుకొన్నానని, దాని

మీర షాపూర్ హైకోర్టుకు వెళ్ళి వుండవచ్చునని అన్నారు Dispute లో వున్న భూమి ఇటువంటిది అని కోర్టు చెప్పి ఇల్లు కట్టుకోమంటే అర్థముంది కాని ఆ నిర్ణయము రాకముందే

మిస్టర్ స్పీకర్ ఎవరు ఏమిచేయగలం మనము remark చేయడానికి వీలులేదు ఆయన కనుక అబద్ధపు స్టేటుమెంటు ఇచ్చినట్లయితే When the Court has decided—we shall take a censure motion against him We shall take them as they are It is in the High Court It is *sub judice* అంతేతప్ప అది నమ్మడానికి వీలులేదు అంటే ఎట్లా We shall take them as they are ఏమైనా కానివ్వండి దానికి లోబడి ఆయన ఇల్లు అంతా ఆయన అమ్ముకానంటే ఇచ్చారు అది నమ్మడానికి వీలులేదని అంటే మనము ఏమిచేస్తాము దానిని గురించి చర్చించడానికి వీలు లేదు I close that subject It is over

PAPERS LAID ON THE TABLE OF THE HOUSE

Annual Financial Statement for 1961 62 of the Andhra Pradesh State Electricity Board

Sri A Satyanarayana Raju I beg to lay on the Table under sub-section (3) of Section 61 of the Electricity (Supply) Act, 1948 (Central Act No 54 of 1948) a copy of Annual Financial Statement for 1961 62 and Supplementary Financial Statement for 1960-61 of the Andhra Pradesh State Electricity Board.

Mr Speaker Paper laid on the Table of the House.

*శ్రీ కె యల్ నరసింహారావు (ఇల్లందు—జనరల్) అధ్యక్షా, మన బడ్జెటు సెషన్ అయిపోయింది Electricity Demand ను మనము discuss చేశాము ఆ సందర్భములో దీనిని ప్రవేశపెట్టడానికి బదులు అంతా అయి పోయిన తరువాత ఇప్పుడు దీనిని ప్రవేశపెట్టడం న్యాయంకాదు ఇకముం దయినా సరే ఈ Demand discussion కు రాకముందే ప్రవేశపెట్టేదానికి చూడవలెనని తమను కోరుచున్నాను.

మిస్టర్ స్పీకర్ వచ్చే సమావేశములో discuss చేద్దాము

Presentation of the Eighth Report of the Committee on Public Accounts

**Sri R. Narayana Reddy (Bhongir)* Sir, I beg to present to the House a copy of the Report of the Public Accounts Committee on Appropriation Accounts 1956-57 and Audit Report, 1958 of the Government of Andhra Pradesh (Eighth Report)

Mr Speaker Report presented

Presentation of the Twelfth Report of the Committee on Estimates

Dr M. Channa Reddy(Vicarabad-General) I beg to present to the House a copy of the Report of the Committee on Estimates on Government Printing Press (Twelfth Report)."

Mr Speaker Report presented

Leave of absence to Sri M. Lakshminarayana Reddy, M L A.

Sri G. Yellamanda Reddy Sir, I beg to move

"That under Rule 265 of the Andhra Pradesh Legislative Assembly Rules, Sri M. Lakshminarayana Reddy, Member, Andhra Pradesh Legislative Assembly, may be granted leave of absence for the present meeting of the Assembly as he is ill."

Mr Speaker Motion moved.

అందరూ అంగీకరించారని నమ్ముతాను

(Pause)

Mr Speaker The question is.

"That under Rule 265 of the Andhra Pradesh Legislative Assembly Rules, Sri M. Lakshminarayana Reddy, Member, Andhra Pradesh Legislative Assembly, may be granted leave of absence for the present meeting of the Assembly as he is ill."

The motion was adopted.

GOVERNMENT BILLS

The Andhra Pradesh Appropiation Bill, 1961
The Andhra Pradesh Appropriation (No 2) Bill, 1961

**The Minister for Finance (Sri K Brahmananda Reddy)* Sir, I beg to move

"That the Andhra Pradesh Appropriation Bill, 1961 be read a first time"

Mr Speaker Motion moved

*శ్రీ పి సుందరయ్య అధ్యక్షా, ఈ విషయముమీద చాల చర్చలు జరిగినవి చాల సూచనలు, విమర్శలు చేయడం జరిగింది నిన్న ముఖ్యమంత్రిగారిచ్చిన సమాధానము చాల విషయాలలో మాకు సంతృప్తి కలిగించలేదు వాటన్నింటిని ఏకరువుపెట్టినా ఉపయోగము లేదు మీరు ఇచ్చిన కొద్ది కాలములో అవన్నీ చెప్పడము సాధ్యమూ కాదు ఈ సందర్భములో రెండు మూడు విషయాలు స్పష్టముగా తీసుకొని రాకతప్పదు మంత్రి వర్గములో ఉన్న తగాదాలు, దానిని అనుసరించి పరిపాలన వ్యవహారాలలో ప్రతి మంత్రి జోక్యము కలిగించుకొనే విధానం అది ప్రజలకు వ్యతిరేకముగా ఉంటోంది అని మా ఉపన్యాసాలలో చెప్పాము దానికి ముఖ్యమంత్రిగారు సమాధానము చెపుతూ భేదాభిప్రాయాలు కమ్యూనిస్టుపార్టీలోనూ ఉన్నాయి శ్రీ రాజేశ్వరరావుగారికి, శ్రీ సుందరయ్యగారికి భేదాభిప్రాయాలున్నాయి అని నెలవిచ్చారు సముద్రములో కెరటాలు వస్తూవుంటాయి దానిలో కలిసిపోతూ ఉంటాయి అని కవిత్వంకూడ చెప్పడం జరిగింది నాకు కవిత్వము చెప్పడము సాధ్యముకాదు అనుకోండి ఒక సిద్ధాంతము కొరకు, ఒక ఎంథా clear administration ఉందా, లేదా అనే దానికోసము- దానిని ఎట్లా జాగుచేయాలి అనే విషయాలలో భేదాభిప్రాయాలు ఉండి, ఆ రీతిగా చర్చలు జరిగితే తప్పకుండా సజీవముగా ఉంటుంది అవి కొంత ఉపయోగకరముగా ఉంటాయి కమ్యూనిస్టుపార్టీలో భేదాభిప్రాయాలు లేవనడములేదు ఇదివరకు ఉన్నాయి ముందు ఉంటాయి ఈ రోజున మంత్రివర్గములో ఉన్న రీతిగా భేదాభిప్రాయాలు లేవు ఏ రీతిగా మంత్రిపదవులు పంచుకోవాలి? పరిపాలనా వ్యవహారాల్లో ఏ రీతిగా జోక్యము చేసుకోవాలని? అనే విధంగా లేవు ప్రభుత్వంవారు అంగీకరించిన చట్టాలకు వ్యతిరేకముగానే పోవడము అనేది జరుగుతోంది రాజకీయ కార్యక్రమాలకు ఇప్పుడు కాంగ్రెసులో ఉన్న తగాదాలకు ముడిపెట్టి ఈ రెండూ ఒకటే అనేది తప్పుకొనేదానికి చూడడమునే

చెప్పవలసి యున్నది కాని అంత తేలికగా తప్పుకోలేరని మాత్రమే చెప్పవలసి ఉంటుంది

అధికారంలో లేని పార్టీల రాజకీయాలు ఏవిధంగా వుండాలనేది వేరు అధికారంలో వున్న కాంగ్రెసువారు తమ సిద్ధాంతాలపై దెబ్బలాడుకొన్నా అది నాకు అవసరంలేదు కాని మంత్రివర్గంలో వుంటూ తమ గ్రూపుకోసం ప్రభుత్వరూల్స్‌ను విధానాలనుకూడ ప్రక్కకు తోసేసి తమకనుకూలంగా ఉప యోగించటం తప్పు అనే నేను చెప్పదలచుకొన్నది ప్రభుత్వం అంటే కాంగ్రెస్, దేశంఅంటే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటే మా గ్రూపు అనేవిధంగా పరిపాలన నడుపుతూ మా విమర్శకు సమాధానం చెప్పకుండా కమ్యూనిస్టుపార్టీలో భేదాభిప్రాయా లున్నాయని చెప్పటం సవ్యంకాదు కమ్యూనిస్టుపార్టీలో అభిప్రాయభేదాలు వుంటే మేము చర్చించుకొంటాము వాటిగురించి ఎవరూ ఏమీ చెప్పవలసిన అవసరంలేదు శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు కౌన్సిల్‌లో చెప్పారట, ఆ బ్రొసీడింగ్స్ నేను తీసికోలేదు ఆకాశహర్మ్యాలన్నీ కూలిపోయాయి మేము ఏకంగా వుండటంతో—అని విసురు విసిరారు చెంగల్‌రాయ్ నాయుడుగారు కాంగ్రెస్‌వారు ఐక్యంగావుంటే కమ్యూనిస్టులు ఒక సీటుకూడా తమకు రాదనే దుర్దతో ఈ విధంగా విమర్శిస్తున్నారు అని చెప్పారు కాంగ్రెస్ ఇతరపార్టీలు కలిసి 1955 ఎన్నికలలో మామీద కుస్తీపట్టిన తరువాత ఎన్నుకోబడినవారమే కాని, కాంగ్రెస్‌వారు దెబ్బలాడుకొంటున్నప్పుడు ఎన్నికై వచ్చిన 40 మందిమే మేము శాసనసభ్యులుగా ఎన్నుకోబడుతున్నామంటే కాంగ్రెస్ పార్టీల, ఇతర పార్టీలయొక్క దయాదాక్షిణ్యాలమీద కాదు. ఎన్నికల ప్రచారంలో మా వెనుక కోటీశ్వరులు, భూస్వాములు వుండి కోట్లకొలదీ డబ్బు ఇస్తుంటే మేము రాలేదు ఆంధ్రదేశంలో 30 సంవత్సరాలనుండి ప్రజలకోసం పనిచేస్తున్నాం కాబట్టి, ఎన్ని త్యాగాలకైనా తయారయ్యాం కాబట్టి మాకు సలామ్ ఇచ్చినమేరకు, మేము పనిచేసినమేరకు మాకు వారు ఓట్లుఇచ్చారు ఈ ఓట్లకు తగినవిధంగా కూడా మాకు ప్రాతినిధ్యం లేదు ఈ రోజు ఉన్న రాజ్యాంగం చట్టంద్వారా అని చెప్పక తప్పదు తెలంగాణాలో కాని, ఆంధ్రలోకాని 51, 57 ఎన్నికలలో మూడోవంతు ఓటర్లు మాకు ఓటుచేసినప్పుడు అరీతిగా మూడోవంతు స్థానాలు మాకిక్కడ వుండాలంటే 100 స్థానాలు వుండాలికాని 40 స్థానాలు కావు ప్రజాస్వామ్యవద్ధతి లేకుండా, ఎక్కడికక్కడ మెజారిటి అనే పేరుతో కాస్త తక్కువఓట్లు వచ్చేవారికి ఏమాత్రం స్థానంలేని ఈ కాంగ్రెస్ ప్రజాస్వామికంలో నేడు మాకు 40 సీట్లు వున్నాయి దీనిని కాంగ్రెస్‌వారు తగ్గించగలరా? లేదా

అనేది రేపు 1962 ఎన్నికలలో చూచుకోవచ్చు ఒకమంత్రి యింకోమంత్రి పరిపాలనా విధానాల్లో జోక్యం చేసుకొని, నీతినియమాలు పదిలి మరల మేమంతా కలిశాము అని చెబుతూ ప్రజలదగ్గరకు వెడితే వారు కాంగ్రెసుకు ఓటు ఇస్తారని వీరు ఎలా ఆశిస్తున్నారో నాకు అర్థంకావటంలేదు ఒక మంత్రిమీద యింకోమంత్రి ఆరోపణలు చేసుకొని చర్య తీసికొంటామనిచెప్పి ఈనాడు మరల మేము కల్సుకొన్నాము, అదివరకు చేసికొన్న ఆరోపణలను వదులుకొన్నాము అనిచెప్పి ప్రజలవద్దకు కాంగ్రెస్ వారు వెళ్ళాలి వారంతా కలిసినంతమాత్రాన మాకు భయంలేదని చెబుతున్నాను కాని వారు మొదటినుండి కలిసివుండకుండా పదవులకోసం దెబ్బలాడుకొంటూ ఆంధ్రదేశానికి కావలసిన అనేక, ముఖ్యకార్యాలను చేయలేకపోయారనే నేను స్పష్టంగా చెబుతున్నాను ఇకముందుకూడా చెబుతాము ఈ రకంగా దెబ్బలాడుకొని తమ పరిధిలోనే, కాంగ్రెస్ పరిమితిలోనే వారు అమలుపరచే విధానాలలోనే ప్రజలకు చేయగల్గిన కొద్దికూడా చేయకుండా ఆంధ్రదేశానికి ఎంతో నష్టం కలుగచేస్తున్నారు ప్రాజెక్టుల విషయంలోకాని, ఉద్యోగుల జీతాలవిషయంలో కాని, పరిశ్రమల విషయంలోకాని, ప్రతి విషయంలోనూ ఆంధ్రదేశం దెబ్బతింటున్నది దానికి ప్రధానకారణం వారిలో వుండే చీలికలు, దెబ్బలాటలే వాటిని త్రోసిపారేసి వచ్చేపరిస్థితిలో లేరు ఆంధ్రప్రజలకు కొద్దివని చేయటానికి అయినా ఏ మంత్రి అయినా పోరపాటుచేస్తే స్వలాభంకోసమో, గ్రూపు రాజకీయాలకోసమో పనిచేస్తే వారిని తీసేయకుండా వారినే మంత్రివర్గంలో వుంచటంలో అర్థం లేదు కాంగ్రెస్‌లో నిజాయితీపరులు లేరని నేను అనుకోవటంలేదు కాని మనుష్యులు దొరకనట్లుగా, నిజాయితీపరులు దొరకనట్లుగా వ్యవహరించటం జరుగుతున్నది సరైన వ్యక్తులనే తీసికోవాలని మేము చెబుతున్నా వినక ప్రజలకు వ్యతిరేకంగా చేసిన పనులను కప్పిపుచ్చి ఒక్కొక్క మంత్రి చేసిన నేరారోపణలను కప్పిపుచ్చి "మేము కలిసిపోతున్నాం" అని చెపుతూ భారత దేశానికి, ఆంధ్రదేశానికి రాజకీయ ప్రజాతంత్రానికి కూడ వారు అవలంబించే విధానం నష్టదాయకంగా వుందని చెబుతున్నాను తప్పుచేసిన మంత్రులను తొలగించాలి ఈ మంత్రివర్గము రాజీనామా చేసి కొత్త మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయాలనే మేము చెప్పాము కాని మేమే మంత్రివర్గాన్ని ఏర్పాటుచేస్తామని చెప్పలేదు 40 మందితో ఏర్పాటు చేయలేమని నాకుతెలుసు కాని ఆంధ్ర ప్రజలకు కలుషితమయిన రాజకీయ వాతావరణం లేకుండా నిజమయిన వాతావరణములో పరిపాలనను సాగించండని తెల్పటము మా

కర్తవ్యంగా భావించి తెల్పుతున్నాము కృష్ణా, గోదావరి నీటి విషయంలో అందరం కలసి తీర్మానం చేశాము నాగార్జునసాగర్ ప్రాజెక్టుక్రింద రెండవ టన్నెల్ డిపైల్స్‌కు పోయినకొద్ది రెండవ టన్నెల్ కట్టటానికి నిరాకరిస్తున్నారు నీరు రాకముందే కట్టకపోతే సాధ్యంకాదు లైమ్‌స్టోన్‌తో వున్న కొండ రెండవ టన్నెల్ ఇప్పుడు త్రవ్వకపోతే ఆ తరువాత చాలా కష్టం ఇప్పుడు ఒక కోటితో సాధ్యం అయ్యేది తరువాత యింకో కోటి అదనంగా ఖర్చుపెట్టినా సాధ్యము కాదని ఇంజనీర్లు గోలచేస్తున్నారు రెండవ ఫేజ్‌తో కలిపి చేసే సిమెంట్ వగైరా లైనింగ్ కూడ చేయకుండా కేంద్ర ప్రభుత్వము అడ్డుపడుతున్నది కాల్వలో నీరు వదలిన తరువాత అది సాధ్యంకాదని ఇంజనీర్లు అంటున్నారు ఒకప్రక్క మహారాష్ట్ర గవర్నమెంటు వారికి ఇవ్వవలసిన నీరు కోయినానుండి తీసికోటానికి టన్నెల్ ఎంత పరిమితిలో కట్టాలో ఆ పరిమితికి కట్టకుండా అసలు 60 T M C కట్టుకోవాలంటే అలా కాకుండా 60 T M C కి అదనంగా ఏ sanction లేకుండా కట్టుకొన్నారు గట్టిగా వారిని అడిగితే మేము ఎక్స్‌పోస్ట్ నేషన్ ఇచ్చుకొంటాములే అంటున్నారు అవన్నీ ప్రభుత్వానికి తెలుసు అయినా మన ప్రభుత్వం పదవుల కోపం దెబ్బలాటలలో మునిగి వుందని మరొక పర్యాయం చెపుతున్నాను ఆర్థిక మంత్రిగారు Sales Tax సందర్భములో చాలా సానుభూతిగా మాంసాన్ని అమ్ముకొనే వారిమీదా, చిన్నచిన్న నేతి వర్తకుల మీదా అనుకోని రీతిగా అదనంగా పడుతున్న విషయాన్ని రిప్రజెంట్ చేసినప్పుడు ఆలోచించి తగ్గించటానికి, కొంతమందికి ప్రత్యేకముగా తగ్గించటానికి ఒప్పుకొన్నారు సేల్స్‌టాక్స్ ఎడ్వైజరీ కమిటీవారు కూడా ఒప్పుకొన్నారు నేను చెప్పినప్పుడు తప్పకుండా చేస్తాము యింకా ఎందుకు చేయలేదని officers కు phone చేసిన సంగతి, స్వయంగా పిలచిన సంగతి నాకు తెలుసు, అయినప్పటికీ 6 నెలలు అయిన తరువాత order ఎందుకు ఇవ్వలేదో మంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను

చిన్నచిన్న విషయాలలో, 6 నెలలవరకు, 8 నెలలవరకు, కాగితాలు క్రిందికిపోకుండా ఉంటున్నాయంటే, ఈ మంత్రివర్గంపైన ఉద్యోగస్తులకుఉన్న గౌరవం, శ్రద్ధాభక్తులు దానినిబట్టే కన్పిస్తుంది అనేకము నేను చెప్పగలను అందుచేతనే ఈ విషయాన్ని గురించి ఈరోజు స్పష్టంగా చెప్పవలసియున్నది అధ్యక్షా, మీరు చెప్పిన ప్రకారంగా, కొండా లక్ష్మణ్ గారు దీన్నిగురించి sub-judice అని అన్నారు నేను ఇప్పుడు ఆవిషయంలో మీతోగాని, వారితోగాని తగాదాకు పోదలచుకోలేదు కాని నేను ఒకటేమాట చెప్పగలను ఇది

వరకు ఏకోర్టుఅయితే ఈభూమి ఎవరిది అని తేల్చకుండా, అది తేల్చేదాకా నీవు ఇల్లు 60 వేలు పెట్టి, 70 వేలు పెట్టి కట్టుకోవచ్చునని తీర్పుచెప్పిందో, అది ఎంత ఉదారంగా చెప్పిందో నాకు అర్థంకావడంలేదు ఈ మంత్రి గారుకూడా చాలా ఉదారంగా ఈ తగాదా భూమిలోకివెళ్ళి కొనుక్కొని, తగాదాకోసం పోటీకి వెళ్ళవలసివచ్చి, దానిమీద తగాదా తేలకముందే దానికి ఖర్చుపెట్టి, 60, 70 వేలో, లక్షో ఎంత ఖర్చుఅయిందో నాకు తెలియదు తరువాత అది కుదరకపోతే, అవతల కావలసివస్తే దానిని దానంచేస్తాము అన్నవారు చేసే ఈదానం అవతల చేసేదానికంటె, ఈ తగాదాలోకి అసలు ఎందుకు పోవాలి అది Secretariat ప్రక్కన ఉన్నట్లయితే, తప్పకుండా వారు ఇవ్వవలసిన సలహా ఏమిటంటే, ఇదివరకు కొంతమంది private వ్యక్తులకు కూడా అధికారంఉన్నా, వారి స్వంతభూములనుకొన్నా, కోర్టులుఇచ్చినా. దీనికి ప్రభుత్వం అవి ముఖ్యమైనటువంటి Secretariat ప్రక్కనఉండే స్థలాలు కాబట్టి, private వ్యక్తులకు ఉండకూడదు, అవి acquire చేయాలనే సలహాఇచ్చి అవి acquire చేయించాలి ఇళ్ళుకట్టుతూనే ఇళ్ళు దానంచేస్తానంటే ఉపయోగంలేదు అంతేకాదు Tank bund ఉన్నది అక్కడ Secretariat buildings కట్టకపోయినప్పటికిని, అక్కడ తోటలు వేసుకొని, సాయంకాలంపూట ప్రజలు విహరించే దానికి ఎంతో తగినటువంటి సుందరమైనటువంటిప్రదేశం అది అటువంటి సుందర ప్రదేశాలలో ఎవరో individuals వచ్చి కొనివేస్తూ వుంటే, దాంట్లో ఆయన భాగస్వామి అయి, ఈ రకంగా చేయడం సరయినది కాదు మాకు ఎవరిదో తరువాత కోర్టు తేలుస్తుందనుకొండి నేను గవర్నమెంటుకు చెప్పేది ఏమిటంటే impartial judicials ని కాపాడదలచుకొంటే గవర్నమెంటు ఈ తగాదాలో ఒక పార్టీకాకూడదు కొండాలక్ష్మణ్ గారు చెప్పినదాన్ని బట్టి చూస్తే కలెక్టరు 'ఇది గవర్నమెంటు భూమి, అతనిదికాదు' అని ఆయన పేటీ పెట్టాడు అందుచేత ఇది కోర్టుముందు ఉన్నప్పుడు, ఏ కోర్టు అయితే ఈ రకంగా ఈ స్థలం ఎవరిది అని నిర్ణయించకుండానే, అది నిర్ణయం ఐనతరువాత చూసుకుంటాము, ఈ లోపల ఇల్లు కట్టుకోండి అని ఉత్తరువు వేసిందో, ఆ కోర్టుముందు మాత్రం ఈ కేసును సాగించడం అనేది న్యాయంకాదు ఆ కోర్టునుంచి దీనిని తప్పించివేసి ఇంకొక కోర్టుకు తీసుకురావలసి యుంటుంది కావలసివస్తే, సరాసరి High Court కే తీసుకువెళ్ళడం అనేది కనీసం ప్రభుత్వం చేయవలసిన కర్తవ్యము లేకపోతే ఈ కోర్టుమీద ఎవరికైనా విశ్వాసము ఉంటుందని అనుకోవడము పొరబాటు, ఎవరిది న్యాయం, అన్యాయం అనేది High Court Judge చేస్తుంది

మిస్టర్ స్పీకర్ ఐతే ఇంకొకటిఉన్నది దానికి వ్యతిరేకంగా పెట్టిన petition ను High Court కొట్టివేస్తే, దానిని విమర్శించడానికి మనకు హక్కు లేదు It comes under contempt of High Court అని మీకు చెబుతున్నాను మనకు ఉన్నటువంటి Constitution లో చిన్న కోర్టును ఏమైనా అన్నా ఫరవాలేదు కాని High Court యొక్క conduct కూడ ఇందులో వస్తున్నది ఎందువల్లనంటే, క్రింది కోర్టు ఇచ్చినటువంటి తీర్పుమీద వారు appeal చేసుకొన్నప్పుడు, High Court కొట్టివేశారు Therefore, I advise you to give up that question and go to another We are entering into a delicate matter Therefore I request you to go to some other matter మీరు గవర్నమెంటుకు చాలా charges ఇచ్చినారు ఏదో మీరు అన్నమాట నిజమే Tank bund లో ఉన్నటువంటి ఈ భూమిని ఎందుకు ఉపయోగించాలి అన్నారు That is enough Let us not go into it further Sub-judice ఒకటి High Court కూడా అందులో వస్తుంది అందువల్ల please go to another matter

శ్రీ పి సుందరయ్య అధ్యక్షా, ఈ విషయంలో నేను High Court తో దెబ్బలాడేదాని మీతో దెబ్బలాడేదానికి తయారుగా లేను కాని శ్రీ కొండా లక్ష్మణ్ గారు High Court దీనిని reject చేసిందనికాదు చెప్పింది

మిస్టర్ స్పీకర్ చెప్పారు క్రింది కోర్టులో ఓడిపోతే దానిమీద petition పెడితే, High Court దానిని dismiss చేసినారు అన్నారు అంటే High Court దాంట్లో ఉందన్నమాట అటువంటప్పుడు అది మనకెందుకు, it is a complicated matter Let us not go into it

శ్రీ పి సుందరయ్య కాని High Court ఆవిధంగా తీర్పు చెప్పలేదని నా point

మిస్టర్ స్పీకర్ వారు dismiss చేశారంటే అర్థం ఏమిటి ?

శ్రీ పి సుందరయ్య ఈ petition, వారు చదివిన దాన్నిబట్టి ఏమి తెలుస్తుందంటే, షాపూర్జీ ఇల్లు కట్టుకోవడం తప్పు అని కాదు High Court కు వెళ్ళింది

మిస్టర్ స్పీకర్ అది ఎట్లా మీకు తెలుసు ?

శ్రీ పి సుందరయ్య వారు చదివిన దానినిబట్టి

మిన్టర్ స్పీకర్ వారు చదివినదాన్ని బట్టి నేను ఇట్లా అర్థము చేసుకొన్నాను Therefore leave it alone?

శ్రీ పి సుందరయ్య మీరు అట్లా చెప్పుతున్నప్పుడు మీతో దెబ్బలాడడానికి నేను తయారుగాలేను కాని High Court judgment విమర్శించే దానికి ప్రతి పౌరుడుకికూడ హక్కు ఉన్నది కాకపోతే motion attribute చేయకూడదు High Court ఆ రకంగా తీర్మానం ఇచ్చిందంటే బయటే మేము దానిని విమర్శ చేసుకుంటాము మొన్న Tenancy Bill రద్దుచేశారు అనుకోండి 50 సవరణలకు ప్రసిడెంటుగారు సంతకంపెట్టి అందులో మొదటి దానికి పెట్టలేదు అని remark చేయడానికి మాకు హక్కుఉన్నది

మిన్టర్ స్పీకర్ ఇక్కడ ఒక convention ఉన్నది స్పీకరు High Court యొక్క మర్యాదను కాపాడాలి High Court స్పీకరుయొక్క మర్యాదను కాపాడాలి ఈ మధ్య మద్రాసు కేసులోకూడా అదే వచ్చింది రెండవవైపు High Court లో petition పెట్టారు ఫలానా judgment తప్పు అని అప్పుడు అది కొట్టివేస్తే, దాన్నిగురించి విమర్శించడం contempt క్రిందికి వస్తుంది ఇక్కడ నేను ఒక convention establish చేయదలచుకొన్నాను I want to show very great respect to the High Court of Andhra Pradesh and I expect that the High Court will show very great respect to the Speaker of this House అందువల్లదాన్ని గురించి ఈ House లో ఏమీ allow చేయదలచుకోలేదు బయట ఏమి చేసుకొన్నా, అది నాకు సంబంధంలేదు ఇక్కడ మాత్రం, I want to show greatest respect to the High Court దాన్నిగురించి motives కూడా attribute చేయనివ్వను, అది నిశ్చయం They will also show great respect to the Speaker because he is the presiding officer of the supreme organ of democracy, viz, Legislature which is not inferior in status to them in any way probably superior to them

Sri Pillalamarri Venkateswarlu That is for the Speaker, what about the House? What about the rights of the Member of the House?

మిస్టర్ స్పీకర్ వినండి కూర్చోండి Speaker ruling ను obey చేయడం, సభ్యుల బాధ్యత

శ్రీ పి సుందరయ్య ఏమైనప్పటికిని ప్రభుత్వము judiciary యొక్క independence ను దృష్టిలో పెట్టుకొన్నప్పటికిని, ఈ కేసు అక్కడ నుంచి transfer చేయించుకోవడం మంచిది

మిస్టర్ స్పీకర్ సరే, పోనివ్వండి , Let us go to another point

శ్రీ పి సుందరయ్య సరే, ఈ రోజు పరిపాలనయొక్క శుభ్రతకోసం, కొన్ని సత్సాంప్రదాయాలు చేసేదానికోసం కాంగ్రెసు సంస్థలోనే పనులు చేసే వాళ్ళు ఉన్నారు చేశేలేరు అని అనుకొనేదానికి తయారుగా లేను అనుకోండి కనీసం officers మీద control పెట్టుకొని check up చేసుకొనే వానికోసం, కేవలం కాంగ్రెసుపార్టీ రాజకీయాలలో చూచుకొన్నా, లేక అంతకన్నా దూరంగా, వాళ్ళ groups, రాజకీయాలు, రాజకీయలాభాలు చూసుకొన్నా, దేనికైనా గాని ఉపయోగపడే విధంగా పనులు జరుగుతూ ఉన్నాయా అంటే లేదు వాళ్ళ groups కు గాని, దేశానికిగాని, ప్రజలకుగాని, కాంగ్రెసుపార్టీకి గాని ఉపయోగం ఉండదు కాబట్టి వాటిని చాలా serious గా ఆలోచించి, ఏ విధంగా ఎక్కడ ఎవరివద్ద లోపాలు ఉన్నాయో పరిశీలించి, మంత్రివర్గంలో లోపాలున్నాయని తెలినప్పుడు, మంత్రివర్గం రాజీనామా ఇచ్చి, కొత్త మంత్రి వర్గాన్ని ఏర్పాటుచేసుకోంటే మన ఆంధ్రదేశానికి భారతదేశానికి బాగుంటుంది లేకపోతే చాలా చెడుసాంప్రదాయాలకు దారితీస్తుంది

అయితే మేము విమర్శించాము కాబట్టి మేము చేసిన మంచి సలహాలు ప్రభుత్వం అమలు చేయకపోతే మేము చేసేది ఏమీ లేదు చెంగల్రాయనాయుడు గారు చెబుతూ "మేము కలుస్తున్నాము, మీ యొక్క ఆశలు ఫలించలేదు, అందని పళ్ళు నోట్లో పడతాయనుకొన్నారు, పడలేదు అందుకు మీరు చాల విచారిస్తున్నారు" అని వారన్నారు అయితే వారు ఎంతవరకు కలిశారో మాకు తెలియటలేదు ఈరోజు పత్రికలలో చూస్తే కూడ మళ్ళీ దెబ్బలాడు కొంటున్నారన్నట్లుగా ఉన్నది అందుచేత యీ రోజు కలుస్తారు, మళ్ళీ దెబ్బ లాడుకొంటారు కాని దాన్నిబట్టికాదు—మన కార్యక్రమాలు ఉండేది నేను యీ విషయాలు ఎందుకు చెప్పాల్సి వచ్చిందంటే—కాంగ్రెసును విమర్శించ టానికి వాకు యీ platform అవసరంలేదు అది బయట ఉన్నది కాని ప్రభుత్వం చేస్తున్న పనులను విమర్శించటం, వారు అవలంబిస్తున్న విధానాలవల్ల ప్రజలకు కలుగుతున్న నష్టాలను తెలియజేయటం, మా కర్తవ్యమని యిక్కడ

చెబుతున్నాము తమరు ప్రతిపక్షానికి కూడ తగిన రీతిగా అవకాశం యిస్తున్నం దుకు అభినందిస్తూ యీ విషయాల గురించి తీవ్రంగా శాసనసభ్యులు, ప్రజలు ఆలోచించాలని కోరుతూ నేను ముగిస్తున్నాను

*శ్రీ యల్ లక్ష్మణదాసు అధ్యక్షా, మనం రెండు ప్రణాళికలు పూర్తి చేసుకొని మూడవ ప్రణాళిక తయారు చేసుకొని ప్రారంభించబోతున్నాము ఈ సమయములో మన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి అదృష్టవశాత్తు తమరు స్పీకర్ గా ఉండటం మాకు ఎంతో సంతోషం అయితే యిది ఆఖరు బడ్జెటు ఏమోనని తమరు అన్నారు కాదు తమరు యింకా నాలుగయిదు బడ్జెట్సువరకు ఉండి ఆంధ్రప్రదేశ్‌ను ముందుకు తీసుకుపోవలసిన మహత్తరమైన త్యాగమూర్తులు, మీకంటే మా కెవరు కావాలి! దేశం ఎంతో అభివృద్ధిచెందుతోంది ప్రజాస్వామికంగా ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అభివృద్ధి యింకెక్కడా జరుగుటలేదని మనం గట్టిగా చెప్పవచ్చును అయితే కరప్షన్ విషయంలో అనేకమంది చెబుతున్నారు దేశంలో కరప్షన్ ఉన్నది నేను ముఖ్యంగా మంత్రివర్గాన్ని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను ప్రతి శాసనసభ్యుని చరిత్ర బాగా తెలుసుకొని ఉండాలి, కాంగ్రెసువాదులేకాదు, కమ్యూనిస్టు, అందరూ కూడ ఒకరినొకరు విమర్శించుకునేటప్పుడు ఆ చరిత్ర తెలుసుకోవాలి ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక అయి వచ్చిన తరువాత మన బాధ్యతలు ఎప్పటికప్పుడు గుర్తుంచుకోవలసిన అవసరం ఉన్నది కరప్షన్ పోగొట్టుటకు ప్రభుత్వం Anti-corruption Board వేసింది అడ్మినిస్ట్రేషన్‌లో ఉన్న కరప్షన్ యీవాళ కాకపోతే ఎప్పటికైనా తగ్గించుకొనే అవకాశం ఉన్నది కాని కరప్షన్ కోర్టులలోకి వెళ్ళకుండ కాపాడవలసిన బాధ్యత యీ శాసనసభ్యులమీద, దేశంలో పెద్ద లందరిమీద ఉన్నది కోర్టులోకి కరప్షన్ వెళ్లితే, కోర్టులోకి డిసీజ్ వెళ్ళినట్లవుతుంది అటువంటి పరిస్థితులు ఆంధ్రప్రదేశ్‌కు రాకుండ చూడవలసిన బాధ్యత పెద్దలందరిమీద ఉన్నదని మనవి చేస్తున్నాను ప్రత్యేకంగా, ప్రభుత్వాన్ని నిర్వహిస్తున్న పెద్దలు—జ్యుడిషరీ మాకు దూరముగా ఉన్నదని, అది వేరే అని, తమకు బాధ్యతలేదని అనుకొనడం పొరపాటు ఏకోర్టులోనైనా, పెద్దకోర్టు గాని, చిన్నకోర్టు గాని, ఎక్కడ కరప్షన్ జరుగుతున్నా ప్రభుత్వం గట్టి stand తీసుకొని చర్యలు తీసుకోవలసిన అవసరం ఉన్నది లేకపోతె మన ప్రజాస్వామ్యం నవ్వులపాలు అవుతోందనేది స్పష్టం అవుతోంది

ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన సరిహద్దు సమస్యలు ఉన్నవి ఏ కారణాల చేతనో అటు ఒరిస్సాలో, యిటు మైసూరు మద్రాసులలో కలసిన సరిహద్దు

లలో లక్షలాది ఆంధ్రులు ఉన్నారు వారంతా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రిందనే ఉండాలని ఆశిస్తున్నారు ప్రభుత్వం వారి విషయమై కూడ శ్రద్ధ తీసుకోవలసిన బాధ్యత, సరిహద్దు సమస్యలు తీర్చవలసిన బాధ్యత ఉన్నదని మనవి చేస్తున్నాను

మంత్రివర్గంలో అభిప్రాయ భేదాలు వచ్చినవని, చార్జీలు ఉన్నవని, కమ్యూనిష్టు సోదరులు మాట్లాడుతున్నారు కాని వారి పార్టీలో వచ్చిన అభిప్రాయభేదాలగురించి కాంగ్రెసువారు ఎప్పుడూ చెప్పుటలేదని నేను మనవి చేస్తున్నాను ఏమైనప్పటికీ మనం రెండు ప్రణాళికలలో ఎంతో అభివృద్ధి చెందాము మూడవ ప్రణాళికను కూడ దిగ్విజయంగా కొనసాగించటానికి కార్యక్రమాలు రూపొందించు కొన్నాము

సమితుల విషయము లో, అధికారాలు యివ్వకూడదని కొందరు సభ్యులు అంటున్నారని కాదు, ప్రభుత్వంకూడ యోచించాలి కేవలం యాక్సెల రేటరును పట్టుకొని స్పీడునే చూసుకొంటు పోవటం కాదు అధికార వికేంద్రీకరణ చేయాలని నిర్ణయించాము అది జరగాలి, కాని ఆ సంస్థలకు ఊపిరి సలపకుండ, ఇక్కడినుంచి పై అధికారులు రోజుకు ఒక G O ను పంపిస్తున్నారు మనం చేసిన చట్టం ఏమిటి? కమిషనర్ నుంచి వచ్చే జి ఓ లు ఏమిటి? ఈ G O లను బట్టి అభివృద్ధి చేయాలనా? లేక fail చేయాలనా? రోజుకు ఒక జి ఓ ను పంపితే—అది ఆచరణ యోగ్యం అవునా?, కాదా, అనేది మంత్రివర్గం బాగా ఆలోచించాలి గ్రామ పంచాయితీలకు సర్వాధికారాలు ఉండాలనుకొంటున్నప్పుడు ఈ జి ఓ ల వల్ల, పంచాయితీలకు ఉన్న అధికారాలు కూడ చెడిపోతున్నాయని మనవి చేస్తున్నాను

దేశాన్ని అభివృద్ధికి తీసుకుపోయే కార్యక్రమాలను, పార్టీదృష్టితో కమ్యూనిష్టులుగాని, యితరులుగాని విమర్శించవచ్చును అది పొరపాటు మనం ఎంతో అభివృద్ధి చెందుతున్నాము మనతోబాటు మన చుట్టుప్రక్కల రాష్ట్రాల సరిహద్దులలో ఉన్న ఆంధ్రులనుకూడ కలుపుకొని ముందుకు తీసుకుపోవలసి నదిగా కోరుతూ విరమిస్తున్నాను

*శ్రీ యన్ సి శేషాద్రి (రాయదుర్గం) అధ్యక్షా, ఈ సందర్భములో రెండు మూడు విషయాలు మనవిచేస్తాను ఈ ఉదయము అనంతపురం కరువు పరిస్థితుల గురించి మంత్రిగారికి చెప్పినప్పుడు, అన్ని జిల్లాలకంటె ఎక్కువ గ్రాంట్స్ యిచ్చామని వారు చెప్పారు Relief works గురించి రెవిన్యూ మంత్రిగారు పాలసీ స్టేటుమెంటులో చెప్పారు, ఈ works విషయములో

contribution insist చేయవలసిన అవసరం లేదని చెప్పారు అయితే జిల్లా కలెక్టర్లు చెప్పేది—కంట్రిబ్యూషన్ యిస్తే తప్ప relief works sanction చేయటానికి వీలులేదని చెబుతున్నారు మంత్రిగారు శాసనసభలో చెప్పే విధానము అక్కడ ఆచరణలో పెట్టుటలేదు అక్కడ అధికారులు సరిగా implement చేయుటకు ప్రభుత్వము ఖచ్చితమైన ఉత్తర్వులు పంపాలి కంట్రిబ్యూషన్ను insist చేయవద్దని చెప్పాలి, లేనిచో అక్కడ ఎనులు జరగవు

Handlooms గురించి వీటికి మూడవ ప్రణాళికలో ఎక్కువగా డబ్బు కేటాయించటం జరిగిందని మంత్రిగారు చెప్పారు అనేక స్కీములు తయారుచేశారు కాని ముఖ్యంగా ఉరవకొండ చేనేత కేంద్రం గురించి చూస్తే ఆ సొసైటీ పని చేయుటలేదు రెండు మూడు సంవత్సరాల నుంచి అనేక విజ్ఞప్తులు ప్రభుత్వానికి పంపాము ఒక స్పెషల్ ఆఫీసరును నియమించి అది విచారించాలి ఒక ట్రైనింగ్ సెంటరు అక్కడ స్థాపించండి, Dyers, designers ను ఏర్పాటుచేసి కొత్త డిజైన్సుతో తయారు చేయించటానికి శిక్షణ యిప్పించాలని కోరితే యీ నాటివరకు ప్రభుత్వం శ్రద్ధ వహించలేదు

Regional Marketing Officers ను ఏర్పాటు చేశారు వారికి ఎన్ని సార్లు చెప్పినా stocks move చేయుటలేదు ఫలానా బట్టకు డిమాండ్ ఉన్నదని, ఫలానా varieties తయారు చేయించమని, వారుచెప్పరు Movement లేక stocks నిలవపడియున్నవి చిన్నతరహా పరిశ్రమల మంత్రిగారు తమ పాలసీ స్టేటుమెంటులో చెప్పారు 2 58 లక్షల లూమ్సు కో-ఆపరేటివ్ ఫోల్డ్ లోకి వచ్చాయని అనగా 58% వచ్చాయని చెప్పారు కేవలము పర్సెంటేజ్ చూస్తే లాభంలేదు Actual గా లాభం ఎంతవస్తోందో చూస్తే తప్ప, handloom sector లో అభివృద్ధిచెందామని చెప్పుకొనుట న్యాయంకాదు ఈ వివర్సు కో-ఆపరేటివ్ సొసయిటీలలో వివర్సు కానివారిని, master weavers ను తీసుకుపోయి డైరెక్టర్సుగా వేస్తున్నారు అటువంటివారిని వేస్తే ఆ సొసైటీస్ ఏ విధంగా అభివృద్ధి చెందుతాయో తెలియదు కాబట్టి వారిని డైరెక్టర్సుగా తీసుకొనకూడదు అనే నిషేధము పెట్టితే తప్ప వివర్సుయొక్క ప్రాబ్లెమ్స్ అవగాహన చేసుకొనుటకు వీలుండదు—

మొదటి పంచవర్ష ప్రణాళికలో ఎస్టిమేట్స్ తయారుచేసి, ఇన్వెస్ట్‌గేషన్ చార్జెస్ కట్టిన పంచాయితీలకు యీ మూడవపంచవర్ష ప్రణాళికలోకూడ డ్రయినేజ్, వాటర్ స్కీమ్సు అమలు జరపబడటం లేదు పెద్ద పట్టణాలలో మాత్రమే వాటర్ సప్లయి అండ్ డ్రయినేజ్ స్కీమ్సు అమలుపరుస్తున్నారు అంతేగాని,

మేజర్ పంచాయితీలసంగతి ఆలోచించటంలేదు రాయదుర్గంలో మొదటి పంచవర్ష ప్రణాళిక కాలంలో స్కీము తయారు చేసినారు అప్పుడే ఇన్వెస్టిగేషన్ చార్జెస్ కట్టినారు గవర్నమెంట్ అప్పు ఇస్తే - ఆ అప్పు తీర్చే స్థోమత వారికి ఉన్నది అటువంటప్పుడు, యీ మూడవప్రణాళికలోనైనా రాయదుర్గం వాటర్ సప్లయి స్కీమును చేర్చుకుండా పోవటం అన్యాయం ఐదారు సంవత్సరాల క్రిందటనే స్కీమ్ను తయారై, ఆర్థికస్థోమత కలిగిన పంచాయితీలకు వెంటనే వాటర్ స్కీమ్ను శాంక్షన్ చేయకపోతే చాలా కష్టంగా ఉంటుంది, పూర్తవుతున్న ప్రాజెక్టుల క్రింద ఆయకట్టు డెవలప్ కావటంలేదని అన్ని పక్షాలనుండి విమర్శవస్తున్నది దానికి కారణం ఆయకట్టు రోడ్స్ డెవలప్ చేయటంలేదు రాయదుర్గం తాలూకాలో భైరవానితిప్ప ప్రాజెక్టు ఉన్నది ఆ ప్రాజెక్టు పూర్తి అయినప్పటికీ, అక్కడ ఆయకట్టు రోడ్స్ లేనందువల్ల, ఆయకట్టు డెవలప్ కావటానికి ఇబ్బందిగా ఉన్నది రెండు సంవత్సరాలక్రిందటనే, అక్కడ కలెక్టరుగా ఉన్న పిచ్చిరెడ్డిగారు ఆయకట్టు రోడ్ డెవలప్మెంట్ కొరకు ఒక స్కీము రెవిన్యూబోర్డుకు పంపించారు ఇంతవరకు ఆ స్కీము సంగతి ఏమైందో తెలియదు అసలు ఆస్కీము ప్రభుత్వానికి అందిందోలేదో, ఎందుకు శాంక్షన్ కాలేదో, తెలుసుకోవటమే కష్టంగా ఉన్నది మీడియమ్ ప్రాజెక్టులు కట్టిన ప్రాంతాల్లో వెంటనే ఆయకట్టు రోడ్సు డెవలప్మెంటుకు సంబంధించి ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ వహించాలని కోరుతూ నేను విరమిస్తున్నాను

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అధ్యక్షా, మొట్ట మొదట మా గురుతుల్యులైన మీరు ఇన్నాళ్ళు ఎంతో శ్రద్ధగా డెమాక్రటిక్ సెంటిమెంట్ను నిర్వహిస్తున్నందుకు మీకు నా ధన్యవాదాలు అర్పిస్తున్నాను ఇక్కడ శ్రద్ధగా పని చేస్తున్న ఆఫీసు స్టాఫ్కు, ప్రెస్కు థేంక్స్ చెప్పటం మా బాధ్యతగా భావిస్తున్నాను ఇవాళ అప్రోప్రియేషన్ బిల్లుపై చర్చ సందర్భంలో "బడ్జెటు-దాని సమస్యలు" గురించి నేను మాట్లాడాలని అనుకొంటున్నాను పాత పద్ధతులలో బడ్జెటు తయారుచేసి లాభం లేదని నేను ఇదివరకే మనవిచేశాను శ్రీ మొరార్జీ దేశాయ్గారుకూడా పాతపద్ధతిలో బడ్జెటు తయారుచేసి ప్రయోజనంలేదని, పాత అకౌంట్స్ పనికిరావని అన్నారు

The question of simplifying the existing accounting structure which has remained more or less unchanged ever since it was drawn up at the introduction of provincial autonomy in 1937 and it does not take into

account the subsequent constitutional changes and the shift in the tempo of Governmental acceptance has been under consideration for some time The matter was reviewed during the year in consultation with the comptroller and Auditor General and it has been decided to recast the accounts and face the change over a period of two years

చాలా ప్రధానమైన మార్పులు రావాలని చెప్పారు ఇప్పుడున్న హెడ్స్ ఆఫ్ ది ఎకౌంట్స్ చాలా మారాలని చెప్పారు ఈ ఎకౌంట్సు స్ట్రక్చర్, యీ బడ్జెటుగీ విధానం పూర్తిగా మారాలని చెప్పారు ఉదాహరణకు మనకు— లేబర్, మిస్ లేనియస్ రెండు డిమాండ్సు ఉన్నవి అవి తీసివేసి లేబర్ క్రిందనే అన్నీ పెట్టమన్నారు డెవలప్ మెంటు డిమాండు క్రిందనే అన్నీ ఉంచమన్నారు ఇతరదేశాలలో బడ్జెటు తయారుచేసేటప్పుడు దానికున్న ఐటమ్స్ రెండు మూడు రకాలుగా విభజిస్తారు ఫంక్షనరీ బడ్జెటు అని తయారుచేస్తారు ఐదారు సంవత్సరాలనుండి మన కేంద్ర ప్రభుత్వం అదేపద్ధతిలో బడ్జెటు తయారుచేస్తోంది మద్రాసు గవర్నమెంటు యీ సంవత్సరం ఆ పద్ధతి ప్రకారం బడ్జెటు తయారు చేసింది దానివల్ల ఉపయోగం ఏమిటంటే— ఏ స్టాఫ్‌కు ఎంత ఖర్చుపెట్టారు? యాక్చుయల్‌గా ఫలితం వచ్చే స్కీములకు ఎంత ఖర్చుపెట్టారు? మొదలైన డిటెయిల్స్ చూపించారు ఫంక్షనరీ ఆర్ పర్పస్ వైజ్ బడ్జెటు తయారుచేసుకోకపోతే లాభంలేదు

అంతేగాక, బడ్జెటుతోపాటు ఎన్నులుకూడ దాంట్లోనే ఉదహరిస్తూ, దానికి సంబంధించిన ఫైనాన్షియల్ బిల్లుకూడ అప్పుడే (బడ్జెటుతోపాటే) తీసుకువస్తే సమగ్రంగా ఆలోచించటానికి వీలవుతుందని మనవి చేస్తున్నాను మన శాసనసభకు సంబంధించి రెండు ముఖ్యమైన కమిటీలు ఉన్నవి ఒకటి— పబ్లిక్ ఎకౌంట్స్‌కమిటీ—అది పోస్టుమార్టెమ్ పనిచేస్తుంది ఆడిట్ అయిన లెక్కలుచూసే కమిటీ అది రెండు—ఎస్టిమేట్స్‌కమిటి అది ఎస్టిమేట్స్ ప్రకారం పని జరుగుతున్నదీ లేనిదీ, దుర్వ్యయం జరగకుండా, ఎఫిషియంట్‌గా జరుగునట్లు చూసే కమిటీ పార్లమెంట్‌కుకూడ అదేవిధమైన కమిటీలు రెండు ఉన్నవి సెంట్రల్ గవర్నమెంట్ గిల్బర్ట్ అనేవారిని పిలిచి, ఆకమిటీస్ గురించి ఒకరిపోర్టు ఇమ్మనమన్నారు "రేషనేల్ ఆఫ్ ఇండియన్ ఎకనమిక్ అర్గనైజేషన్" ఎట్లా ఉండాలనేది ఒకరిపోర్టు ఇమ్మనమన్నారు The last Planning provides people with an opportunity for doing what is beyond the mind of even the imagination of the Planners,

ని వారు చెప్పారు ఆరెండు కమిటీలతోపాటు, పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ మాదిరి "కంట్రోలు కమిటీ ఆన్ పబ్లిక్ సెక్టార్" అను ఒక ప్రత్యేకమైన కమిటీని ఏర్పాటుచేయాలని, ఆ కమిటీవారు మొత్తం పబ్లిక్ సెక్టార్‌కు సంబంధించిన విషయాలన్నీ పరిశీలించాలని అన్నారు దానివల్ల వాటి అటానమీ కొంత దెబ్బ తింటుందని కొందరు చెబుతారు అశోక్ చందాను యీనాడు ఫైనాన్స్ కమీషన్ ప్రెసిడెంట్‌గా వేశారు ఆయన "యాస్పెక్ట్స్ ఆఫ్ ఆడిట్ కంట్రోల్" అనే పుస్తకంలో అటానమీ అనేది ఎట్లాంటిదో చెప్పారు

Ashok Chanda Aspects of Audit Control

"But autonomy which is inherent in any form of public enterprises does not mean the abdication of Governmental responsibility and authority Nor does it mean the abrogation of Parliamentary control The problem is to find a systematic and a stream-lined Parliamentary control in which the essentials will remain and the regions disappear in which the undertakings will be free to function without undue let and hindrance, a freedom which will be scrupulously honoured so long as they function economically and efficiently."

అని వారు ప్రధానంగా చెప్పారు అందువలన, యిప్పుడు అమలులో వున్న ఆడిట్ విధానంలో కొంత మార్పు రావలసిన అవసరం వున్నదని మనవి చేస్తున్నాను ఇప్పుడు న్యూ సర్వీసెస్ అని మరొక విధానం వుంది బడ్జెట్‌లో లేక విడిగా తేవలయునంటే యీ న్యూ సర్వీసెస్ విధానంద్వారా తీసుకుంటున్నాము ఇక బడ్జెట్‌లో కేటాయించుకున్న సొమ్ము ఏవిధంగా ఖర్చు చేయబడుతున్నదో గమనించండి ఆఖరినిముషం వరకు ఖర్చు చేయకపోవడం, జనవరినుండి మార్చిలోపల ఖర్చుచేయటానికి తొందరపడడం జరుగుతున్నది ఇందులో ఎటువంటి దుబారా జరుగుతున్నదోకూడా గమనించాలి Economy అంటే ఒక్క official economy యేకాదు ఈనాడు యితరత్రా ఎంతో waste జరుగుతున్నది దీనిని experts, యితరులతో కలిసిన ఒక కమిటీచే పరిశీలింపచేయాలి లేకపోతే మూడునెలల కొకసారి కార్యక్రమాల్ని నిర్ణయించి, ఆ మూడునెలలలో నిర్ణయించిన పని జరిగిందీ, లేనిదీ చూడాలి అందువలన జనవరిమండి మార్చిలోపల ఖర్చుచేయడానికి అందరూ తొందరపడడం, లాప్సు అవుతుందని దిగులుపడడం అదేమి వుండదు, ఈ విధానం తప్పక అవలంబించాలి మనకు మూడవ ఫైనాన్స్ కమిషన్ రాబోతున్నది దీని విషయంలో మనం చాలా శ్రద్ధ తీసుకోవాలి ఇప్పటికే రాష్ట్రానికున్న

అధికారాలన్ని కేంద్రపరం అయిపోయినవి ఫైనాన్సు కమిషన్‌కు సంబంధించి శాసనసభ మెమొరాండం పంపితే బాగుంటుందనుకుంటున్నాను, క్రిందటితడవ మమ్ములను కోరారు ఆవిధంగా అప్పుడు పంపించాము అయితే, యిదివరకు రెండు, మూడు ఐటమ్స్‌మాత్రమే యిస్తున్నారు వాటిని ఎక్కువ చేయించడానికి ప్రయత్నించవలసిన అవసరమున్నది విదేశాలనుండి మనదేశానికి కొన్ని గ్రాంట్లు వస్తున్నవి వాటినుండి మనకు వస్తున్నది చాలా తక్కువగా వున్నది అందుకొరకు కూడా ప్రయత్నించవలసిన అవసరమున్నది

బడ్జెటువిధానాన్ని సరిచూడడానికి consultative committee నియామకం విషయమై ఇంతకుముందు రాజగోపాలనాయుడుగారు చెప్పారు అటువంటి కమిటీలయొక్క నియామకంయొక్క అవసరం చాలా వుంది అయితే యిన్ని కమిటీలా! అని ఎవరయినా అనవచ్చు మనం ఇక్కడ ఇంగ్లండు పార్లమెంటరీ డెమాక్రసీని అమెరికన్ ఫెడరలిజాన్ని కొంత తీసుకుని అమలు జరుపుతున్నాం ఈ రెంటిని blend చేసిన democracy మనది పరస్పర చర్చల వలన యిది విజయవంతం అవుతుంది తమకుజ్ఞాపకం వుండే ఉంటుంది తిలక్ గారు అన్నారు 'responsive cooperation ఇవ్వడానికి నేనుసిద్ధంగా ఉన్నాను' అని Responsive co-operation అంటే ఏమిటి? దానికి ఆయన వివరాలను కూడ ఇచ్చారు మేము ఒక మంచి సూచన చేసినట్లయితే, మీరు దానికి response యిచ్చినట్లయితే దానికి కావలసిన co-operation మేము ఇస్తాము అన్నారాయన ఆ పద్ధతిలో ప్రజలకు కావలసిన సమస్యలు ఆలోచించవలసియున్నది ఈ responsive cooperation ఎట్లా అమలు జరగాలనే విషయం కూడ ఆలోచించాలి మనం— Planning, democracy, Socialism యీ మూడింటిని కలుపుతున్నాము ఆవిధముగా వాటిని కలిపి అమలు జరుపుతున్నప్పుడు ప్రతి సమయములోను ప్రజలయొక్క participation లేకపోతే అది జయప్రదం అయ్యే అవకాశంలేదు అందుకనే ఇంగ్లండులోనూ—'Government by committee' అని చెప్పారు ఆ విధంగా సమస్యలన్నీ సమగ్రంగా చర్చించబడడానికి అవకాశం వుంటుంది మనం రెండు ప్రణాళికలు పూర్తిచేసుకున్నాం కాని యింకా imagination వుంది మనం welfare state వైపు పురోగమిస్తున్నాం ఈ స్థితిలో ప్రతి stage లో కూడ ప్రజలయొక్క participation ఎంతో అవసరమయి వుంది ఈ participation—Political గా కాకుండా physical గా కూడ వుండాలని నేను చెబుతున్నాను మనం రూపొందించే plans అన్నింటికిప్రజలలో ఉత్సాహం ముందు తీసుకురావాలి నేను ఇంకొక విషయంకూడ యీ సందర్భంలో చెప్పదలచుకున్నాను మన

plans అన్ని సక్రమంగా, జయప్రదం కావడానికి గాను ఈతరం యువకులకు తగినంత ఉత్సాహం ఇవ్వవలసిన అవసరం ఎంతైనా వుంది మన తరం వాళ్ళకు వెళ్ళి అనేక త్యాగాలుచేసింది ఈ తరం construction programme లో మంచి ఉత్సాహం యిచ్చినట్లయితే ఎంతయినా సాధించడానికి తయారుగా వుంది ఈ సమయంలో శాసనసభకుకూడ నేనొకవిషయము తెలియజేయదలచుకొన్నాను మన దేశభక్తి, చేసిన త్యాగాలు దేశ జాతీయ జీవితంపై ఎల్లప్పుడు ప్రతిబింబించేవి ఆ ఆదర్శ జీవితాన్ని మనము యీ సమయములో మరింత జాగ్రత్తగా గడపవలసిన అవసరం వుంది లేకపోతే ఈతరం మనను నెట్టివేసి ముందుకుపోతుంది మనం సరిగా లేకపోతే భవిష్యత్తు అంధకార బంధురం అవుతుంది ఆ విధంగా కాకూడదు సోషలిస్టు సమాజంవైపు మనం నిజాయితీతో నడవాలని, ఆ విధంగా దానిని సాధించాలని కోరుతూ, తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను

*శ్రీ నాగినేని వెంకయ్య (అద్దంకి) అధ్యక్షా, బడ్జెట్టుపై చర్చ పూర్తి అవుతున్నది సభ్యులు చెప్పిన అభిప్రాయాలపై మంత్రులు ప్రత్యుత్తరాలను ఇచ్చారు, సరసమైన విధంగా అందులో ముఖ్యమంత్రిగారు, ఇరిగేషన్ శాఖా మంత్రిగారు, ఆర్థికమంత్రిగారు సరసమైన ధోరణిలో ప్రతి అంశానికి ప్రత్యుత్తర మివ్వడానికి వీలైనంత ప్రయత్నం చేశారు అందుకు సంతోషం అయితే వాటిని కార్యరూపంగా జయప్రద మొనర్చడానికి తగు మార్గాలు వెతకవలసి నదిగా నేను కోరుతున్నాను మనం వాస్తవంగా ప్రజారాజ్యాన్ని ఏర్పాటు చేసుకొనవలయునంటే ప్రజలకు సన్నిహితమైన భాషలో పరిపాలన సాగించక తప్పదు ఇంతకాలంలో అది అమలు జరుగుతుంది, ఇంతకాలంలో ఈ భాష బోధనాభాష అవుతుందనే వాళ్ళు ఏమీ ప్రభుత్వం ఇవ్వలేకపోయినందుకు నా విచారాన్ని ప్రకటిస్తున్నాను ఇప్పటికైనా ప్రభుత్వము, ముఖ్యంగా విద్యా మంత్రిగారు తమ అభిప్రాయాన్ని మార్చుకుని ఇందుకు అనుకూలమైన ప్రయత్నాలు చేస్తారని నేను ఆశిస్తున్నాను నేను ఇంతకుముందు పరిపాలనలో ఉన్న జాగు గూర్చి మనవి జేసివున్నాను దానిని పోగొట్టడానికి ప్రభుత్వం సత్వర చర్యలు తీసికొనవలసి యున్నది అవసరమైతే సభ్యులు సూచనలు ఇవ్వడానికి తయారుగా ఉన్నారు లేక మంత్రివర్గమే కూర్చుని ఈ విషయాన్ని పరిశీలించాలి అందుకు మార్గాలు అన్వేషించాలి ఇందులో ముఖ్యమైనది మన రాష్ట్ర సంపదను ఏ విధంగా పెంచాలనేది దీనికొరకు ఏ కమిటీని నియమించి అయినా జరుగుతున్న దుబారాను ముందుతగ్గించడానికి ప్రయత్నించాలి పెట్టుబడిఖాతాకు ఎక్కువ మొత్తం కేటాయించడానికి ఆలోచించాలి అందుకు సంబంధించికూడ

ప్రభుత్వం వారి ఇష్టానందుకు చింతిస్తున్నాను బడ్జెటు తరువాత సప్లిమెంటరీ బడ్జెటులు ఎన్నో వస్తున్నాయి డబ్బు కేటాయించడంలో అనేక మార్పులు, చేర్పులు జరుగుతున్నాయి శాంక్షను ఐన పనులు, కొంతవరకు అయిన కార్య క్రమాలలో కూడ ఎంతో ఆలస్యం జరుగుతున్నది ఎమ్మిలేరు స్కీము క్రింద రెండు సంవత్సరాల క్రిందటనే నీరు యివ్వడానికి అవకాశము ఉన్నప్పటికి, ఇంజన్లు మొదలైనవాటిలో మార్పులు చేస్తూ ఇంతవరకు నీరు ఇవ్వకుండా జాగుచేశారు రుద్రవరం-ఒంగోలు విద్యుచ్ఛక్తి స్కీము pass అయి సంవత్సర న్నర అయింది ఆచరణలో పెట్టడానికి యింతవరకు ప్రయత్నము జరగలేదు ఇందుకు ప్రభుత్వ యంత్రాంగం చురుగ్గా పనిచేయించడానికి ప్రయత్నిస్తారని ఆశిస్తున్నాను ప్రభుత్వ నిర్వహణలో నున్న కార్పొరేషన్లు మొదలైనవాటి యొక్క నివేదికలు శాసనసభముందు పెట్టించాలి వాటిని సమగ్రంగా పరిశీలించడానికి శాసనసభకు అవకాశం ఉండాలి ప్రణాళికకు అవసరమైన సాధన సంపత్తిని సమకూర్చడానికి ప్రభుత్వము ఆలోచించాలి మంత్రివర్గములోని గ్రూపుకు సంబంధించి అనేక విమర్శలు వస్తున్నాయి ఈ విషయాలు మేము మాట్లాడవలసిన అవసరం లేదనుకుంటాను పరిపాలన సౌష్ఠవంతంగా, నిజాయితీగా నడపడానికి ఈ గ్రూపు ప్రయత్నించాలి కేవలం మంత్రిపదవుల కొరకే ఇవి ఏర్పడ్డాయనే విమర్శ రావడం మంచిదికాదని మనవిచేస్తున్నాను రామభక్తులు, సహకార విధాన ప్రచారకులు అయిన దేవాదాయ మంత్రిగారు కేవలము రామదాసుగారిని శాసనాల విషయంలో అనుకరించాలని అనుకోకుండా పాక్షికదృష్టి లేకుండా దేవాలయాల విషయాలలో, యితర విషయాలలో వ్యవహరించడానికి తీవ్రంగా కృషిచేస్తారని ఆశిస్తున్నాను

*శ్రీ యు రంగబాబు (ఇచ్ఛాపురం) అధ్యక్షా, ప్రభుత్వం నిర్వహిస్తున్న సంస్థలయొక్కగాని, ప్రభుత్వధనమున్న సంస్థలయొక్కగాని రిపోర్టును, వాటి అకౌంట్స్ శాసనసభలముందు పెట్టవలయునని పార్లమెంటు స్పీకర్ గారు సెలవిచ్చివున్నారు ఉదాహరణకు ఒక విషయం యీ సందర్భంలో చెప్పవచ్చు హైదరాబాదులో యునైటెడ్ యిన్స్యూరెన్సు కంపెనీ ఒకటి ఉంది ప్రభుత్వము షేర్లు అందులో సగము లేక 80 శాతమువరకు వున్నాయి ఈ సంస్థ అయిదారేళ్ళనుండి డివిడెండ్సు డిక్లేర్ చేయకుండా వుంది అలాగే ప్రభుత్వం క్రింద ఆజంజాహి మిల్సు వున్నాయి ఇక్కడవున్న బిజినెస్ దీని ద్వారా చేయబడలేదు ఓరియంటల్ కంపెనీ మొదలగు వాటిద్వారా జరిగింది కొంతకాలం క్రితం దానిని లిక్విడేట్ చేయడానికి కూడా ఆలోచించారు ఆ సంస్థ షేర్లకు డైరెక్టర్స్ ఆఫ్ ది బోర్డు యొక్క చైర్మన్ శ్రీ గుప్తాగారు

ఇప్పుడు దానిని లిక్విడేట్ చేయడానికి ఒక కొత్తపద్ధతి వుపయోగించనున్నారు దానిని మరొక సంస్థలో మెర్జ్ చేయడానికి వారొక తీర్మానంచేసుకున్నారు ఏకంవెనీ అయితే హెచ్చు డివిడెండ్సు డిక్లేర్ చేస్తుందో దానితో దీనిని మెర్జ్ చేస్తే ప్రభుత్వ షేర్సుకు, కాపిటల్‌కు విలువ పెరుగుతుంది కాని, ఆ విధమైన ఆలోచన లేకుండ, 5 శాతము మాత్రమే డివిడెండు డిక్లేర్ చేసిన హిందూస్థాన్ ఐడియల్‌తో మెర్జ్‌చేస్తాం అంటున్నారు దీనివలన ప్రభుత్వపు షేర్సు యొక్క విలువ చాలా తగ్గిపోతుంది ఇదివరకు దామోదర రెడ్డిగారి కేసులో మనం చూశాము ఆయన అనాడు స్టాక్ ఎక్ఛేంజ్ మార్కెటుకు సంబంధించి హైదరాబాదులోనున్న కొటేషన్ మాత్రమే చూశారు అప్పుడు బొంబాయిలో హెచ్చుగా వున్నది ఆ విధంగా బొంబాయి కొటేషన్ కూడ చూసి షేర్సు అమ్మివుంటే ఇంకా హెచ్చుమొత్తం వచ్చివుండేది ఆ విధంగా చూడలేకపోవడము వలన ఎనిమిదిలక్షల లోటుకు ఆయన కారణభూతులయ్యారు ప్రభుత్వ నిర్వహణలో ఇటువంటివి జరుగకుండ చూడవలసిన అవసరం ఎంతయినావుంది ఇంతకుముందు లక్ష్మణదాసుగారు, శేషాద్రిగారు చెప్పారు అనేకమైన కాన్ఫ్లిక్టింగ్ జి ఓ లున్నాయి ఒక సంవత్సరం క్రిందట మేమొక డెప్యూటేషన్ ఇచ్చాము అది యిచ్చిన తరువాతనే గాకపోయినా, ప్రభుత్వం నాలుగున్నర లక్షల రూపాయలు కంప్లీట్ గాకుండా మిగిలియున్న ఫామిన్ రోడ్సు పూర్తి చేయుటకు యివ్వడం జరిగింది దానిని నిర్వహించడానికి ప్రభుత్వం రెండు జి ఓస్ యివ్వడం జరిగింది మొదటిది పనికి సంబంధించి, రెండవది యిన్‌స్ట్రక్షన్స్ అంతకుముందు పని ప్రారంభించి డబ్బు యివ్వలేకపోయినప్పుడు మేము ఛీఫ్ సెక్రటరీకి పెటిషన్ పెట్టడం జరిగింది దానిని ఛీఫ్ సెక్రటరీగారు ఎంక్వయిరీలో పెట్టారు రెవిన్యూ డిపార్టుమెంటు సెక్రటరిస్ అమాయకులవడం వలన, అసమర్థులవడంవలన యీ విధంగా జరుగుతున్నదని నేను చెప్పడము లేదు కాని, ఇటువంటి కాన్‌ఫ్లిక్టింగ్ జి ఓస్ యివ్వడంలోనే వుంది పొరబాటు ఇందుకు లోపం ఎక్కడవుందో ఆలోచించాలి ఈ జి ఓ సరిగా రాకపోవడం వలననే యీ విధమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయితప్ప మరొకటి కాదు కలెక్టర్సుకు, సెక్రటరిస్‌కే వాటిని అమలులో పెట్టడం తెలియక పోతే, శాసనసభ్యులం మాకు ఎలా తెలుస్తుంది ? మంత్రులు చూడాలి ఈ విధముగా జి ఒస్ వలన వస్తున్న లోపాలను సవరించడానికి ప్రభుత్వము వెంటనే పూనుకోవాలి మంత్రులు తమ సిబ్బందితో యీ విషయమై ఆలోచించి చేయాలి

మరొక విషయముంది వెనుకబడిన తరగతులకు సంబంధించి మన ప్రభుత్వం తీసుకున్న స్టెప్ మరే ప్రభుత్వం తీసుకోలేదు వెనుకబడిన తరగతులకు 35 శాతం సీట్లు మనం రిజర్వు చేయాలన్నాం మైసూరు ప్రభుత్వం నాగన్న గౌడ్ కమిటీని నియమించి 60 శాతం వెనుకబడిన తరగతులకు కేటాయించింది అది ఆ విధంగా వుండగా ఉద్యోగాలలో వీరికి సరియైన రక్షణ మనం కల్పించ లేక పోతున్నాం సీట్లు కేటాయించడంలో కూడ జనరల్ పూల్‌లో అందరినీ కలిపేస్తున్నారు అక్కడ వీరికి అసలు స్థానము వుండని పరిస్థితి ఏర్పడుతున్నది ఈ విషయాలన్నీ ఆలోచించవలసినదిగా కోరుతున్నాను

*శ్రీ జి ఎల్లమందారెడ్డి అధ్యక్షా, గత నెల రోజులుగా మనం బడ్జెటు పై చర్చ కొనసాగిస్తున్నాం ఈ సమయంలో కూడ చెప్పవలసిన విషయాలు చాలా వున్నాయని నేను భావిస్తున్నాను ఎందుకంటే—యీ రోజున మనము ప్రభుత్వానికి నూరు కోట్లకు పైగా యిస్తున్నాం ఆ డబ్బును ఏ విధముగా ఖర్చు చేయాలనే విషయం ఆలోచించక పోయినట్లయితే చాలా యిబ్బందులు తరువాత ఏర్పడతాయి ఈ 40 రోజులలో ప్రభుత్వ పక్షంనుండి ప్రతిపక్షం నుండి అనేక విమర్శలు వచ్చాయి అందుకు ఆయా శాఖామాత్యులు తమకు తోచిన విధముగా సమాధానాలు చెప్పారు సభ్యులు యిచ్చిన కట్ మోషన్లు విషయములో ప్రభుత్వం జాగ్రత్తగా ఆలోచించి, రాబోయే సంవత్సరములలో అవసరమైన చర్యలు తీసుకొనవలయునని నేను మనవి జేస్తున్నాను ఎందుకంటే—సభ్యులు చెప్పిన విషయాలు ప్రజలయొక్క అభిప్రాయాలు కనుక వారు చెప్పిన విషయాలలో పసలేదనడానికి వీల్లేదు కొంతమంది మంత్రులు ప్రతిపక్షం విమర్శించినదనే విధముగా మాట్లాడారు అది సరియైన భావన కాదని మనవి జేస్తున్నాము మొదటి రెండు పంచవర్ష ప్రణాళికలలో జరిగిన పనిని ప్రతిపక్షం తప్పక గుర్తించినది

పునాది సిద్ధాంతాల విషయంలోనే ప్రభుత్వం విఫలమైనప్పుడు ఆ విషయాలను ప్రభుత్వ దృష్టికి, ప్రజల దృష్టికి యీ సభద్వారా తేవలసిన అతిముఖ్యమైన బాధ్యత ప్రతి పక్షంమీద వున్నది కాబట్టి అనేక విషయాలలో ప్రతిపక్షం వారు చాల సృజనాత్మకమైన సూచనలు చేశారు. కేవలం ప్రతిపక్షం వారు చేసిన విమర్శ అని చెప్పి త్రోసివేసినంత మాత్రంచేత రాష్ట్రానికిగాని, పరిపాలనకుగాని ఏమాత్రం ప్రయోజనం జరుగదని మనవి చేస్తున్నాను వేద ప్రజల పరిస్థితులను బాగుపరచే విషయంలోను, ప్రణాళిక యొక్క ఆశయాలను సాధించుకొనే విషయంలోనుకూడ ప్రతిపక్షం చాలా జాగ్రతగా స్టడీచేసి

చాల విషయాలు నేకరించి చెప్పడమే కాకుండా అనేక విషయాలలో మాకు వున్న అనుభవాలనుకూడ ప్రభుత్వ దృష్టికి తేవడం కలిగింది వస్తువుల ధరలు విషయములో గాని, కార్మికుల విషయములో గాని, మనరాష్ట్రములో పరిశ్రమల అభివృద్ధి జరగని విషయములో గాని, ఇరిగేషను విషయములో మునుముందుకు పోయే విషయము గురించి కాని కేవలము విమర్శదృష్టితో కాకుండ రాష్ట్ర పురోభివృద్ధికి అవసరమైన సూచనలు యివ్వడము జరిగింది ప్రభుత్వము వీటిని జాగ్రతగా పరిశీలించాలని కోరుతున్నాను ప్రణాళికకు సంబంధించి ప్రతిపక్షానికి సంబంధించి కొన్ని సవరణలు వచ్చాయి వాటి విషయంకూడ ప్రభుత్వం జాగ్రతగా ఆలోచించాలని మనవి చేస్తున్నాను మన ప్రభుత్వానికి డబ్బు యిస్తున్నాము అటువంటప్పుడు ఆ డబ్బు మీద మనకు అదుపు ఏమిటి? దీనినిగురించి ప్రభుత్వమువారిచ్చిన గైడ్‌లోనే ఒక విషయం స్పష్టంగా చెప్పారు అసెంబ్లీ యింత డబ్బు యిచ్చిన తరువాత అసెంబ్లీకి ఆ మొత్తంమీద ఏ రకమైన తనికీవుండాలనే విషయం వున్నది ప్రతి చిన్న విషయముమీద అసెంబ్లీ తనికీ చేయలేదు ప్రభుత్వంవారే పబ్లిక్ అకౌంట్స్ కమిటీయొక్క ప్రాముఖ్యతను గురించి వారిచ్చిన గైడ్‌లో చెప్పారు ప్రభుత్వంవారు ఖర్చుచేసే పద్ధతులను గురించి యీ సభకు బాధ్యత వహిస్తున్న అకౌంట్సు కమిటివారు నివేదిక తయారు చేయడం, ఆ విషయాలగురించి చర్చ జరపడం, ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవడం చాల ప్రధానమైనవని అని నేను మనవిచేస్తున్నాను అకౌంట్సు కమిటీ విషయములో తమరు ఒక పార్టు నోటీసు ప్రశ్నను అలౌ చేసి తమరుకూడ శ్రద్ధ కనబరచారు. మీకు ధన్యవాదాలు ఈనాడు ప్రభుత్వంవారు ఖర్చు చేసే వ్యవహారాలు చూసినప్పుడు చాల విషయాలలో అసెంబ్లీవారు గమనంలోకి తీసుకోవలసియున్నదనీ, అకౌంట్సు కమిటీవారు కడు జాగ్రతగా ఆలోచించవలసి యున్నదని తెలుస్తుంది దీనికి తగవైన ప్రాతిపదిక నొకదానిని తమరు ఏర్పాటు చేయాలని నేను మనవి చేస్తున్నాను మనకు అనేక రిపోర్టులు వస్తుంటాయి వాటి విషయములో తగు శ్రద్ధ తీసుకోక పోతే ప్రయోజనం వుండదు అసెంబ్లీ కొంత డబ్బు పాస్ చేస్తుంది. ఆ మంజూరు చేసిన డబ్బుమీద అసెంబ్లియొక్క ప్రతినిధిగా తనికి చేయడానికి పబ్లిక్ అకౌంట్సు కమిటీవుంది, ఆ కమిటివారు ఈ జమాఖర్చు చూచి తమ అభిప్రాయాలతో ఒక నివేదిక యిస్తారు ఆ నివేదికను అసెంబ్లీవారు చర్చించడం, ప్రభుత్వమువారు శ్రద్ధవహించి తగుచర్యలు సకాలములో తీసుకోవడం జరుగకపోతే మనం పాస్ చేసిన డబ్బుమీద మనకే అజమాయిషీ లేకుండా పోతుందని మనవిచేస్తున్నాను. ఇప్పుడు కొట్టొచ్చినట్లు కనబడే రెండుమూడు

విషయాలు తమకు తెలియజేయాలనుకొంటున్నాను అసెంబ్లీ కొన్ని పద్దులు మంజూరు చేసినప్పటికీ ప్రభుత్వంవారు కంటిన్‌జెన్సీ ఫండునుంచి కొంత డబ్బు స్వయంగా ఖర్చుచేసుకోడానికి అవకాశం వున్నది కాని ఆ సంవత్సరంలోనే అది అసెంబ్లీచేత మంజూరు కాబడవలసియున్నది అక్కౌంట్సు కమిటీవారు కూడ యీ విషయాలలో రికమెండ్ చేశారు 1957-58 లెక్కలు చూచినట్లయితే ఒక విషయం తెలుస్తుంది మనం మంజూరు చేసినదానికంటె కొన్ని కోట్ల రూపాయలు జాస్తిగా ఖర్చుచేశారు, కాని ఇమ్మీడియట్ సెషనులో అసెంబ్లీ మంజూరు పొందలేదు అందువల్ల యీనాడు కాన్‌స్టిట్యూషను ప్రకారంగా వాటిని అసెంబ్లీకి తేవాలని అక్కౌంట్సు కమిటీవారు రికమెండు చేయవలసిన పరిస్థితి ఏర్పడింది, ఇది గతవిషయమే కావచ్చు కాన్‌స్టిట్యూషను ప్రకారం అక్కౌంట్సు కమిటీవారు చేసిన సూచనలప్రకారం ప్రభుత్వం ఏ పద్దు క్రింద అయినా అధికంగా డబ్బు తీసుకున్నప్పుడు యిమ్మీడియేట్ సెషనులో అసెంబ్లీకి తెచ్చి అసెంబ్లీవారి అనుమతి పొందాలి ఖర్చుచేసే పద్ధతిలో అసెంబ్లీకి పూర్తి అజమాయిషీ వుండేటట్లు చేస్తారని ఆశిస్తున్నాను కంటిన్‌జెన్సీఫండు నుంచి తీసుకొని ఖర్చుచేసుకొనే పద్ధతిలోకూడ గైడ్‌లో యీ విధంగా చెప్పబడి వున్నది

"The Public Accounts Committee has accordingly laid down certain principles for examining the classes of new items of expenditure which should be treated as new services and for which the vote of the Legislature should be obtained - in irrigation etc costing over 1 lakh rupees—ఆ రకంగా లక్షరూపాయల వరకు ఖర్చుచేసి—After the Legissature meets, supplementary demands will be presented to it for covering items of such expenditure and after supplementary demands are voted by the Legislature the amounts drawn from the Contingency Fund are repaid into it

దీనిని ప్రభుత్వంవారు ఖచ్చితంగా అమలుజరపాలని కోరుతున్నాను మొన్న ప్రశ్నల సందర్భంలో భావనగర కాంగ్రెసులో పెట్టిన ఎజిటేషను సందర్భంలో 8 లక్షలు రూపాయలు ఖర్చుచేసినట్లు చెప్పారు ఆ రకంగా ఒక లక్షరూపాయల వరకు ఖర్చుచేసుకోడానికి అవకాశం వుంది మూడు లక్షలు ఖర్చుచేసినప్పటికీ కూడ యిమ్మీడియెట్‌గా వచ్చే సెషనులో సప్లిమెంటరీ డిమాండ్సుక్రింద పెట్టి గ్రాంటు తీసుకోకపోవడం చాల గమనించదగ్గ విషయమని మనవిచేస్తున్నాను పబ్లిక్ అక్కౌంట్సు కమిటీవారు ప్రభుత్వదృష్టికి తెచ్చారు ఒకటి రెండు

సంవత్సరాలనుంచి ప్రభుత్వంవారు తొందరగా తేవడానికి ప్రయత్నం చేస్తు వ్నారు కాని యీ వద్దు విషయంలో ఒక లక్షకు బదులు 3 లక్షలు ఖర్చుచేశారు ఇది మంచిదా కాదా అనే విషయంపై నేనిప్పుడు చర్చించబోవడంలేదు ఆచర్చ మొన్ననే జరిగింది ఖర్చుచేసిన తరువాత వచ్చే సెషనులో మంజూరుపొందే పద్ధతి ఆచరించకపోవడం చాల విచారకరమైన విషయము ఇప్పుడైనా ఆర్థికశాఖ మంత్రిగారు తగుశ్రద్ధ తీసుకుంటా రనుకొంటున్నాను పబ్లిక్ అక్కౌంట్సు కమిటీయొక్క స్ట్రిక్చర్సును ప్రభుత్వం జాగ్రతగా చూడకపోతే అక్కౌంట్సు కమిటీ, అప్రోప్రియేషను బిల్లుల ఫలితమే లేకుండపోతుందని మనవిచేస్తున్నాను పబ్లిక్ అక్కౌంట్సు కమిటీ ఫంక్షనింగులో మాకున్న డిఫికల్టీస్ కొన్ని చెప్పవలసి యున్నది పబ్లిక్ అక్కౌంట్సు కమిటీ జనరల్‌గా పోస్టుమార్టెమ్ వంటిదంటు న్నారు అది నిజంగాకూడ అంతే పబ్లిక్ అక్కౌంట్సు కమిటీవారు చర్యలు జరిపేలోపలనే అన్నివిషయాలు చూచే సాంప్రదాయం వున్నది కాని పబ్లిక్ అక్కౌంట్సు కమిటీవారి దృష్టికి కొన్ని సీరియస్ ఇర్రెగ్యులారిటీస్, కరప్షను, మిస్‌అప్రోప్రియేషనులకు సంబంధించినవి వచ్చినప్పుడు వారు జాగ్రతగా విచా రించ వీనుకున్నప్పుడు ప్రభుత్వాధివతులు సకాలంలో విషయాలమీద తగు సమాచారం అందించలేదని యీ సభావేదికమీద పెట్టిన అక్కౌంట్సు కమిటీ వారి రిపోర్టులోవున్న విషయం తమదృష్టికి తెస్తున్నాను

మిస్టర్ స్పీకర్ పబ్లిక్ అక్కౌంట్సు కమిటీ రిపోర్టు చాలు అయిన తరువాత ముఖ్యమైన విషయాలమీద చర్చకు అవకాశం యివ్వవలెనని కోరడా నికి సభ్యులకు హక్కు వున్నది అట్లా ప్రత్యేకంగా కోరితే వచ్చే సెషనులో తప్పకుండ అట్టి అవకాశం యిస్తాను ఇది మంచి సాంప్రదాయం ఇంపార్టెంట్ ఐటమ్స్‌ను కావాలంటే చర్చిద్దాము Let us discuss here openly and the Government also will take care of it

శ్రీ జి యల్లమందారెడ్డి థాంక్యు, సర్, ఇప్పుడు మీకు ఒక చిన్న పేరా చదివి వినిపిస్తాను ఏడు డిపార్టుమెంటులకు సంబంధించి అతిముఖ్యమైన అంశా లకు సంబంధించి అక్కౌంట్సు కమిటీవారు ఆయా శాఖాధిపతులు యిచ్చిన సమాధానాలతో తృప్తిపడక సవివరమైన నోటు కావాలని కోరినప్పుడు ఆరు నెలలవరకు కూడ ఆ నోటు రాకుండా పోయినది దానినిగురించి అక్కౌంట్సు కమిటీవారు సభవారి దృష్టికి తెచ్చారు సైము లేదు కాబట్టి నేను ఆ ఐటమ్సును చదవడంలేదు

మిస్టర్ స్పీకర్ వచ్చేసారి దానిమీద డిస్కషను పెట్టండి.

శ్రీ జి యల్లమందారెడ్డి సకాలములో నోటు అందించునట్లుగా ఆర్థికశాఖమంత్రిగారు ప్రయత్నము చేస్తారని ఆశిస్తున్నాను ఒక డిపార్టు మెంటులో పరిశీలించిన తరువాత నాలుగైదు సంవత్సరములై ఆడిటర్ జనరల్ దగ్గరకు వెళ్ళిన తరువాత రెండు నెలలైనా time ఇవ్వడానికి ఆక్షేపణలేదు ఆరు నెలలైనా వారికి నోట్ రాకపోతే అప్రాప్రియేషన్ బిల్లు పబ్లిక్ అకౌంట్స్ కమిటీ పరిస్థితి సక్రమంగా నిర్వహణ అయినట్లు కాదని మనవి చేస్తున్నాను పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చెప్పిన కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను కొంతమంది బాధ్యతగల వ్యక్తులు డబ్బుఖర్చు చేయడంలో దుర్వినియోగం చేశారని తమ అధికారానికి మించిప్రవర్తించారని రాష్ట్రానికి నష్టం కలుగజేసారని అందుచేత responsibility fix చేయాలని పబ్లిక్ అకౌంట్స్ కమిటీ కోరింది అదేమీ జరుగలేదు కొంతమంది retire అయిపోయినారు కొంతమంది చచ్చిపోయారు రివ్వాన్ వింకిల్ క్లబ్‌లో మాదిరిగా కొన్ని సంవత్సరాలక్రితం చేపరును చదువుతున్నట్లు ఉంటున్నది పబ్లిక్ అకౌంట్స్ కమిటీ వారందరూ ఏకగ్రీవంగా with the advice and guidance of Auditor General - irrespective of party politics ఏమైనా సూచించినపుడు దానిపై సరియైన కాలంలో చర్య తీసుకొనకపోతే పబ్లిక్ అకౌంట్స్ కమిటీ అనేదానికే అర్థం ఉండదు అది ఫార్మల్ కమిటీగా ఉండిపోతుంది "ఇస్తినమ్మావాయనం అంటే పుచ్చుకొంటినమ్మా వాయనం" అన్నట్లు ఉంటుంది ఒకసారి పబ్లిక్ అకౌంట్స్ కమిటీ stricture pass చేసిన తరువాత దానిని serious గా తీసుకుని responsibility fix చేయడమే కాదు, సరియైనచర్య తీసుకొనడంకూడా జరగాలి అపుడే పరిపాలనా వ్యవహారాలలో సక్రమంగా ఖర్చుచేసే విధానానికి పునాదులు వేసుకున్నట్లు అవుతుందని మనవి చేస్తున్నాను పబ్లిక్ అకౌంట్స్ కమిటీ రిపోర్టుప్రకారం కొన్ని లక్షలవరకు దుర్వినియోగం అయింది వివరాలలోనికి నేను వెళ్ళడం లేదు వచ్చే సమావేశంలో చర్చకు అవకాశం ఇస్తామని మీరు అన్నారు, ఈ లోపల ఆర్థికమంత్రిగారు ఆర్థికశాఖచే ఆ రిపోర్టును పరిశీలింప జేయాలని మనవి జేస్తున్నాను ఆఖరు విషయం ఫైనాన్స్ కమిషన్ విషయం మొన్న మద్రాసురాష్ట్ర ఆర్థిక శాఖామాత్యులు చెప్పారు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఒక gentlemen's agreement కు వచ్చి రాష్ట్రానికి ఉన్నవి కేంద్రానికి ఇచ్చామని, కాని దురదృష్ట వశాత్తు కేంద్రప్రభుత్వము letter ను మాత్రమే అమలుజరిపి ఆ agreement spirit ను పోగొట్టారని అయన చెప్పారు ఈపరిస్థితి ఇట్లాగే కొనసాగితే రాష్ట్రాలు ఇచ్చిన అధికా

రాన్ని వెనుకకు తీసుకోడానికి ఏమాత్రం జంకము అనికూడా ఆయన చెప్పాడు అంత స్పష్టంగా చెప్పడం చాలా సంతోషించవలసిన విషయం అని మనవిచేస్తున్నాను రాష్ట్రాల ఫైనాన్సుల విషయంలో మనకుఉన్న హక్కులను కేంద్రప్రభుత్వంవారు తీసుకుని సక్రమంగా ఇవ్వనపుడు మన ఆర్థిక శాఖా మాత్యులు ఖచ్చితంగా మన rights కోసం నిలబడి పోట్లాడాలితప్ప అక్కడ ఆర్థిక శాఖామాత్యులు కాంగ్రెసువారే, ఇక్కడవారు కాంగ్రెసువారే అని మెదలకుండావుంటే మనరాష్ట్రానికి చాలా నష్టం కలుగుతుంది ఈ విషయంలో మన ఆర్థిక శాఖామాత్యులు గట్టివై ఖరి అవలంబించకపోతే మనకు రావలసిన భాగాలలో తక్కువవచ్చే ప్రమాదం ఉంది ఆర్థికమంత్రిగారు కేంద్రంనుంచి ఎక్కువగా రాబట్టే విషయంలో ఫైనాన్సుకమిషన్ ఎదుటపెట్టే case విషయంలో గట్టిగా ఉండాలని ఇంతవరకు గట్టిగా ఉండలేకపోయారని మనవి చేస్తున్నాను

ప్రతిపక్షంవారు చేసిన సూచనలని brush aside చేయకుండా జాగ్రత్తగా పరిశీలిస్తారని ఆశిస్తున్నాను ఇంతేకాకుండా తమరు ఒకటిన్నర నెలలుగా మాపార్టీని ప్రధానమైన ప్రతిపక్షంగా గుర్తించి మాహక్కులకోసం గట్టిగా సహాయపడినందుకు తమకు మా పార్టీతరపున అభివందనాలు తెలియచేస్తూ విరమిస్తున్నాను

*ఆర్థికమంత్రి (శ్రీ కె బ్రహ్మానందరెడ్డి) అధ్యక్ష, మరల అప్రొప్రియేషన్ బిల్లుపై గౌరవసభ్యులు చాలమంది మాట్లాడారు Leader of the opposition కూడ మాట్లాడారు మొట్టమొదట వావిలాల గోపాలకృష్ణయ్య గారు classification of existing system of budgeting and accounts గురించి మాట్లాడారు కేంద్రప్రభుత్వమే దానిని revise చేయాలని అనుకుంటున్నారు ఆ మాదిరే instructions ఇచ్చారు ఆ మాదిరిగానే మనము చేయాలని అనుకుంటున్నాము Next supplementary estimates వచ్చేసరికి ఆ పద్ధతి అవలంబించబడుతుంది Public Consultative Committee కావాలన్నారు అది అవసరం లేదనుకుంటున్నాను మనకు ఎస్టిమేట్సుకమిటీ ఉంది వారు economy గురించి చూడవచ్చును Reorganisation గురించి చూడవచ్చును సలహాలు ఇవ్వవచ్చును ఈ House కు Estimates Committee, Public Accounts Committee ఉన్నాయి కాబట్టి ఇంకొకకమిటీ అక్కరలేదనుకుంటాను Vote of legislature లేనిదే ఏ expenditure incur కాకూడదని అన్నారు మామూలుగా అంటే సాధారణంగా vote of legislature లేనిదే expen-

diture incur కాదు శాసనసభ sessions లో లేనపుడు urgent గా ఏదైనా ఖర్చుచేయవలసి వస్తుంది అపుడు contingency fund నుంచి draw చేసి వెంటనే శాసనసభ ముందు పెట్టడం, మీ ఆమోదాన్ని పొందడం, మామూలైన విషయం ఎట్టి పరిస్థితులలోను vote of legislature లేనిదే ఖర్చుపెట్టకూడదని అంశే ఇబ్బంది కలుగజేస్తుంది మన కార్యక్రమాలకు అడ్డం వస్తుంది కొంచెం ఆటంకం కూడ వస్తుంది జనరల్‌గా vote of legislature లేనిదే executive ఖర్చుచేయకూడదనేది సిద్ధాంతం ప్రతిపక్షం వారు విమర్శలు చేస్తున్నారు కాబట్టి వారి విమర్శలు లెక్కచేయకూడదని యల్లమందా రెడ్డిగారు చెప్పారు ప్రభుత్వము అలా ఉండదండి ఎప్పుడూ, డెమాక్రెసీలో వున్న గొప్పే అది మీరు చేసే విమర్శలు ఏమైనప్పటికి కూడా తప్పకుండా ఆలోచించాలి, సహేతకంగా ఉంటే వాటిని మనం అంగీకరించి ఆచరణలో పెట్టే పద్ధతి ఉంటేనే, స్పీకరుగారు మొన్న సెలవిచ్చినట్లు మెజార్టీ రూల్ అయినా మైనార్టీల సక్రమమయిన న్యాయమయిన అభిప్రాయాలకు తావు యిచ్చినపుడే డెమాక్రెసీ సక్రమముగా పనిచేస్తుంది అన్న సంగతి మీ కందరికి తెలిసినదే అది అతిక్రమించకుండానే మనం అందరమూ పని చేసుకుంటున్నాము అనుకుంటాను పబ్లిక్ అకౌంట్స్ కమిటీవారు చెప్పిన విషయాలను గౌరవం చేయాలి, అందులో ఏమైనా లోపాలు చెబితే సర్దుబాటు చేయాలి అన్నారు నేను అంగీకరిస్తున్నాను ఈ కమిటీకి అపోజిషన్ లీడరును కాని డివ్యూటీ లీడరును గాని చేర్మెన్‌గా వేయడంలో, అటువంటి కన్వెన్షన్ ఏర్పాటు చేయడంలో మా ఉద్దేశము—ప్రభుత్వ లోపాలను వేటిని కప్పిపుచ్చుకుండా చూడాలని ఏమైనా లోపాలున్నాయని చెబితే ఆలోచించి చర్య తీసుకోవాలనే ఉద్దేశం ఏదో కప్పిపుచ్చుకుందాము, ఎవరికి తెలియకుండా చేద్దాము, ఉద్యోగులు తప్పులుచేస్తే చర్య లేకుండా చేద్దామని మా ఉద్దేశం కాదు తప్పకుండా పబ్లిక్ అకౌంట్స్ కమిటీవారు ఏమైనా సిఫార్సులు చేస్తే ప్రభుత్వం ఆలోచించాలి, తగు చర్య తీసుకోవాలి ఒక్క విషయం Additional excise duty కి సంబంధించి సుబ్రహ్మణ్యంగారు, మద్రాసు ఆర్థికమంత్రి చేసిన స్టేటు మెంటుతో నేనుకూడ సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను నేనుకూడ కేంద్ర ప్రభుత్వానికి వ్రాస్తాను అందులో ఏమీ భేదాభిప్రాయం లేదు ఆ అభిప్రాయంతో నేనూ ఏకీభవిస్తాను నిన్ననే కాన్సిలులోకూడా చెప్పాను ఫైనాన్సు కమిషన్ ముందు ఏ ఏ విషయాలు పెట్టాలో ప్రభుత్వంకూడా ఆలోచిస్తోంది ఫైనాన్సు డిపార్టుమెంటువారు ఆలోచిస్తూనే ఉన్నారు మొత్తం case strong గా పెట్టే ప్రయత్నం జరుగుతోంది ప్రత్యేకంగా మా దృష్టిలోనికి

కూడా కట్టారని నేను చెప్పింది చెప్పారు ఊరికినే చెప్పలేదు అపోజిషన్ సభ్యులు "మీరు తగాదాలు పడుతున్నారు, ఇంకా తగాదాలు పడండి, మాకు ఎంతో మేలు" అని చెబుతూఉంటే తొందరపడి గాలిమేడలు కట్టవద్దని అన్నాను వేరే ఏమీ చెప్పలేదు అందుకని చాంట్లో యేమీ తప్పలేదనుకుంటాను ఆంధ్రదేశంలో పెద్దపెద్ద విషయాలకు సంబంధించినంతవరకు, రివర్ వాటర్స్ డిస్ప్యూటు, నాగార్జునసాగర్ విషయంలో ఇండస్ట్రీస్ విషయంలో ఏదైనా ఆంధ్రప్రజలకు పెద్దపెట్టున సంబంధించిన సమస్యవైన ఎన్ని భేదాభిప్రాయాలున్నప్పటికీ ఆంధ్రప్రజలు, ఒక పార్టీ కాదు కమ్యూనిస్టుపార్టీ కాదు అన్ని పార్టీల వారు ఒకేపద్ధతిని అవలంబించారు ఇండస్ట్రీస్ రాలేదనే చాంట్లో కాంగ్రెస్ బెంచెస్ కమ్యూనిస్టు బెంచెస్ ఆంధ్రప్రదేశంయావత్తు ఒకటే చెబుతున్నది చాంట్లో భేదాభిప్రాయం లేదు ఏకగ్రీవంగా తీర్మానం చేశాము నాగార్జునసాగర్ ఎగ్జిక్యూషన్ ఎట్లాఉండాలి అనేదానిలో భేదాభిప్రాయం లేదు గ్రూపులలో భేదాభిప్రాయం రాజకీయపక్షాలలో భేదాభిప్రాయం లేనప్పుడు గ్రూపులలో భేదాభిప్రాయం ఉన్నంతమాత్రాన దెబ్బతింది అనడం సక్రమంగాదు తరువాత మీట్ మర్చెంట్సు, బటర్ అండ్ ఫీ మర్చెంట్సు గురించి చెప్పారు ప్రతిపక్ష నాయకులు పదే పదే యీ విషయాన్ని ప్రభుత్వదృష్టికి తీసుకువచ్చాను నేను నిన్న ప్రశ్నకు సమాధానం, బటర్ అండ్ ఫీ విషయం చాల తేలిపోయింది స్లాబ్ రేటు వేయడం ప్రతిపక్షనాయకులు అంగీకరించిన పద్ధతి ఏర్పాటుచేశాము మీట్ మర్చెంట్సుకి చిన్నవారికి, బాధకలుగకుండా, ఇప్పటికీ తమకు తెలుసును పదివేల రూపాయల ఉర్నోవరుకు 7500 రూపాయల టర్నోవరుకు ఏమీలేదు ఎక్కువ బాధలేకుండా చేయాలని అనేకచోట్లనుంచి రిప్రజంటేషనులు వచ్చినవి ఇదివరకే చెప్పాను హైదరాబాదులో కూర్చున్నప్పటికి బుచ్చర్ మర్చెంట్సు ఇబ్బందులను ప్రభుత్వం సానుభూతితో ఆలోచించి సేల్సుటాక్సు అడ్వయిజరీ కమిటీ సిఫార్సు తీసుకుని ఆలస్యం చేయకుండా త్వరితగతిని చేయడానికి వీలుంది దానిలో ఒక స్లాబ్ రేటు పెట్టి ఇబ్బందులు లేకుండా చేద్దామనే ఒక ఉద్దేశ్యం ఉంది

శ్రీ పి మందరయ్య స్లాబ్ రేటు కాకుండా చిన్నవారిని పూర్తిగా మినహాయించాలని సేల్సుటాక్సు ఎన్క్వయిరీ కమిటీవారు చెప్పారు.

శ్రీ కె. బ్రహ్మానందారెడ్డి చిన్నవారంటే 7,500 రూపాయల టర్నోవరు ఉన్నవారికి ఏమీలేదు పైవారికి ఎక్కువ టర్నోవరు ఉన్నవారికి స్లాబ్

రేటు నిర్ణయిస్తాం దీనిగురించి ప్రతిపక్ష నాయకులతో డిస్కషన్ చేయడానికి ఆక్షేపణలేదు ఏవైనా ఇబ్బందులు ఉంటే

శ్రీ డి నరసయ్య రెండు బస్తాల చిల్లర గింజలున్నా ఆఫీసరు చూస్తే

శ్రీ కె బ్రహ్మానందారెడ్డి గింజల సమస్యకాదు మీట్ మర్చెంటు సంగతి

మిస్టర్ స్పీకర్ అది చాల పెద్ద ప్రశ్న సేల్సుటాక్సు ప్రారంభించి నప్పటినుంచి కొంత మినహాయించి వైవారికి వస్తు వేస్తారు అదంతా ఇప్పుడు తీరుగదోడి చర్చించడానికి వైము లేదు

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి 7500 రూపాయలు టర్నోవరు వరకు సేల్సు టాక్సు లేదు బుచర్, స్లాటర్ హవుసెస్ .

మిస్టర్ స్పీకర్ అదికూడ తీసివేయమంటారా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి వారు రిప్రజెంటేషన్ చేశారు

"ఇందులో కొంత sale కాకుండా ఉంటుంది అలా sale కాకుండా ఉన్నపుడు కొంత నష్టము వస్తూవుంటుంది మాకు ఈ బాధ అన్నీ పడలేము, ఏదోవిధముగా చూసి చేయండి" అని వారు చెప్పారు

మిస్టర్ స్పీకర్ మొదటినుంచి చివరిదాకా ఒకటేనా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి లేదండి ఏదో చిన్నవారికి నెలకు ఒక రు 100, రు 200 సంపాదించుకొనేవారికి లెక్కలు లేకుండా ఈ burden ను lighten చేయాలని ఉద్దేశము శ్రీ లక్ష్మన్ బాపూజీగారి విషయము subjudice అని తమరే చెప్పారు కాకు సంబంధం లేదు. తరువాత అన్ని విషయాలు బాగా జరిగినవి గత 40 రోజులుగా ఈ శాసనసభలో అంత ఎక్కువ తర్జనభర్జనలు లేకుండా సక్రమముగా, సాఫీగా తమరు నడిపించినందుకు తమకు నేను గవర్న మెంటు తరపున, మా పార్టీ తరపున ధన్యవాదాలు మనవిచేస్తూ శెలవు తీసు కొంటున్నాను

మిస్టర్ స్పీకర్ ఓటింగుకు పెట్టేముందు యీ స్టేజ్‌లో ఒక ఇంపా ర్టెంటు మేటర్ ఉన్నది.

I am permitting Dr. Pattabhi Rama Rao to read a letter addressed by the Chancellor of the Andhra University to the Chief Minister. Though it may be a

confidential letter, he wants that it should be known to the members Therefore, I am permitting D Pattabhi Rama Rao to read that letter from the Chancellor.

Sri S B P Pattabhi Rama Rao Mr. Speaker, Sir, in his confidential letter dated 29th March, 1961, to the Chief Minister, the Chancellor of Andhra University has stated as follows

Sri P Sundarayya Sir, I rise on a point of Order.

ఇది ఛాన్సలర్ వ్రాసిన జాబు మొత్తమంత అని అనుకొన్నాను దానిలో నుంచి కొన్ని ఎక్స్ట్రాక్ట్స్ చదవడమే పద్ధతి అయితే

మిస్టర్ స్పీకర్ హోల్ లెటర్ అదేకదా

శ్రీ పి సుందరయ్య కాదండి

Mr Speaker Is it the whole letter or only extracts you are reading ?

The Minister for Education and Transport (Sri S. B. P Pattabhi Rama Rao) Almost the whole letter.

Sri P Sundarayya If it is a whole letter, I have no objection But, if it is only extract, even if it is 'almost' or even one sentence

Sri S. B P Pattabhi Rama Rao The Chancellor has desired me to read the following

Mr Speaker All right.

Sri P Sundarayya My point of Order is this. If the Chancellor asked the Education Minister to read a portion of the letter the letter has to be placed, according to our rules, on the table of the House

Mr Speaker . We shall see If necessary, I shall ask the Minister to bring the whole letter to me

Sri S. B. P. Pattabhi Rama Rao I will read the whole letter.

మిస్టర్ స్పీకర్ చదవండి

Sri S B. P Pattabhi Rama Rao Sir, in his confidential letter dated 29th March to the Chief Minister, the Chancellor of Andhra University has stated as follows

"In the report of the proceedings of the State Assembly as given in the 'Deccan Chronicle' of the 29th March, Sri Sundarayya, the Leader of the Opposition is said to have made the following observations —

> 'that the Governor had asked for a new panel of names for appointment as Vice-Chancellor of the Andhra University. He added that it was stated that a new panel was asked for at a time when practically finally the name of Mr. Gopalaswamy was selected for the post. xxx xxx

You are also free to share with the Assembly the following information

"(1) On the 18th March 1961, I communicated to the Education Minister the panel of names recommended to me by Selection Committee in regard to the filling up of the Vice-Chancellor's post. (2) On the 20th March, I received the Education Minister's reply dated the 19th March recommending the appointment as Vice Bhancellor of one of the three names recommeded In spite of the advice of Government, I was not able to approve any of the persons selected by the Committee (3) Accordingly, on the 20th March 1961, I wrote to the Chairman of the Committee asking for a fresh panel of names adding 'I should be gratefull if the names of some persons who are absolutely outstanding in the field of education could be selected at his very early convenience.' I had also requested the Chairman in my letter that full details of the qualifications and experience of the persons recommended might also be furnished to me.

If you like you can read the whole of my letter to the House "

(Sd) Bhimsen Sachar

---

xxx Expunged as ordered by the hon Speaker

Mr. Speaker So, you have read the whole letter now.

Sri S B. P. Pattabhi Rama Rao Yes, Sir

XXX XXX

Mr. Speaker The question is

"That the Andhra Pradesh Appropriat.on Bill, 1961, be read a first time."

The motion was adopted

Sri K. Brahmananda Reddy Sir, I beg to move

"That the Andhra Pradesh Appropriation Bill, 1961, be read a second time "

Mr. Speaker The question is

"That the Andhra Pradesh Appropriation Bill, be read a second time "

The motion was adopted

Clause 2

Mr. Speaker The question is

"That clauses 2 do stand part of the Bill "

The motion was adopted.

Clause 2 was added to the Bill

Schedule

Mr Speaker The question is

"That Schedule do stand part of the Bill."

The motion was adopted.

Schedule was added to the Bill

Clause 1

Mr. Speake The question is

"That clause 1 do stand part of the Bill."

The motion was adopted

Clause 1 was added to the Bill.

Preamble

Mr Speaker. The question is

"That Preamble do stand part of the Bill"

The motion was adopted.

Preamble was added to the Bill

Sri K. Brahmananda Reddy Sir, I beg move

"That the Andhra Pradesh Appropriation Bill, 1961 be read a third time and passed"

Mr. Speaker Motion moved.

శ్రీ పి సుందరయ్య అధ్యక్షా, మూడవ రీడింగ్ సందర్భంలో ఒక విషయం చెప్పక తప్పదు, వైస్‌ఛాన్సలర్ షిప్ క్వశ్చన్ గురించి మంత్రివర్గానికి ఏమీ సంబంధంలేదని, వారు ఎటువంటి రికార్డులు సలహాలు ఛాన్సలర్‌కు పంప వలసిన అవసరం కాని, పంపిందికూడా లేదని దానిపై డిస్కస్ చేస్తున్నప్పుడు ముఖ్యమంత్రిగారు చెప్పారు గవర్నరుగారు ఛాన్సలర్ కెపాసిటీలో తప్పితే గవర్నరు రూపంలో ఇక్కడ ప్రవర్తించే సమస్యేలేదు ఇప్పుడు విద్యామంత్రి గారు చదివిన జాబులో ఆ పేనల్ మూడుపేర్లు నా దగ్గరకు వచ్చాయి వచ్చిన తరువాత ఆ మూడు పేర్లను విద్యామంత్రికి పంపాను. విద్యామంత్రి దానిలో నుండి ఒక పేరు మాకు సూచించారు ఎడ్యుకేషనల్ మినిస్టర్ అంటే గవర్నమెంటు తరఫున సూచించారు ఎడ్యుకేషనల్ మినిస్టర్ అంటే ఇండివిద్యువల్ కెపాసిటీ కాదు—ఎడ్యుకేషనల్ మినిస్టర్‌కు పంపించాను అని వుంది ఆ లేఖలో రెండవసారి గవర్నమెంటు అని ఉంది

It is not even Education Minister without consulting his own Cabinet As Education Minister, as part of the Goverment వారు సూచన చేసినప్పటికీ కూడా గవర్నమెంటు సూచనను నేను అంగీకరించలేక పోయాను సెలక్టు కమిటీ వేసిన మూడు పేర్లను నేను ఆమోదించలేక పోయాను కాబట్టి, వారు ఏది సెలక్టు చేయవలసినదని రికమెండ్ చేశారో అదికూడా నాకు సంతృప్తికరంగా లేదు కాబట్టి, నేను తిరిగి చైర్‌మన్‌కు వ్రాశాను-అని వారు అంటున్నా రనుకోండి కాని నిన్న ముఖ్యమంత్రిగారు సమస్యను చర్చిస్తున్నప్పుడు పేనల్‌లో ఏ పేర్లు వచ్చాయో మాకు తెలియదు మేము ఎవరిని రికమండ్ చేయలేదు మాకు ఏమీ సంబంధంలేదు

పత్రికలలో ఏమి చేశారో అదంతా ఛాన్సలర్ ఇండివిడ్యువల్ రెస్పాన్సిబిలిటీ తప్ప మాకు ఏమీ తెలియదు అని ఈ ఫ్లోర్ మీద చెప్పి యీ రోజు ఛాన్సలర్ నుండి వచ్చిన లెటర్ శాసనసభలో చదివిన తరువాత అసలు యూనివర్సిటీ యాక్ట్ ప్రకారం ఎడ్యుకేషన్ మినిస్టరుకు ఈ పానల్ పోవాలా? పోతే "వారికి రికమెండ్ చేయాలా? అదిలేదని శాసనసభలో మంత్రిగారు వాగ్దానం చేశారు వ్యతిరేకంగా యీ ప్రొసీజర్ ఎందుకు జరిగింది? జరిగిన తర్వాత, ఆ ఫాక్ట్ ముఖ్యమంత్రిగారికి తెలిసిన తర్వాత శాసనసభలో మాకేమీ తెలియదు మాకేమీ సంబంధం లేదని యీ హౌస్‌ను మిస్‌లీడ్ చేస్తూ ఇక్కడ స్టేట్‌మెంట్ చేయడం జరిగింది నేను మరల రిపీట్ చేస్తున్నాను ఛాన్సలర్ ఆర్డర్ పాస్ చేసిన తరువాతనే వత్తిడి తెచ్చి వేశారు That should be enquired జరిగిందొకపైతే ముఖ్యమంత్రిగారు ఒక మాట చెబుతున్నారు అందుచేత ఆ హోల్ ఫైల్స్ దానికి సంబంధించిన ఫైల్స్ గవర్నరు నుండి, ఎడ్యుకేషన్ మినిస్టర్ నుండి తెప్పించాలి దానికి ఒక కమిటీ వేసి నిజానిజాలు తెలుసుకోవలసివుంది ఛాన్సలర్ చెప్పించినంతమాత్రాన, లేదా ముఖ్యమంత్రి చెప్పించినంతమాత్రాన యీ రోజు శాసనసభలో జరిగింది ఒకపైతే జరగలేదని ముఖ్యమంత్రిగారు డబాయించిన తరువాత మొత్తం ఉన్న సంగతులన్నీ ఇక్కడ పెట్టడం వారికి, మొత్తం రాజకీయ జీవితానికి, ఛాన్సలర్‌కు, సెలక్షన్ కమిటీకి, మనకు కూడా న్యాయం చేసుకోవటం అవుతుంది మంత్రిగారు ఒక మాట అడిగారు నీమాట మీద నిలబడతావా? ఆ రకంగా ఆర్డర్ వేసిన తరువాత ఉపసంహరించుకొన్నారు అని, నేను నిలబడతానని చెప్పాను అందుచేత యీ మూడవ రీడింగ్‌లో వచ్చిన కొత్త పరిణామాలను బట్టి తప్పనిసరిగా ప్రభుత్వంఆలోచించి యీ పనులు వెంటనే చేయడానికి బాధ్యత తీసుకోవాలని కోరుతున్నాను

శ్రీ ఎన్ బి పి పట్టాభిరామారావు అధ్యక్షా, తమరు ఉత్తరం చూసే వుంటారు అందులో గవర్నమెంటు అడగలేదు పాత స్పీచెస్ చూచినా లీడర్ ఆఫ్ ది అపోజిషన్‌కు తెలుస్తుంది గవర్నమెంటు వారిపై ఒత్తిడి చేయదు ఛాన్సలర్ గవర్నమెంటును కన్సల్ట్ చేయవచ్చును. ఎవరైనా కన్సల్ట్ చేయవచ్చును కన్సల్టుచేస్తే అది వేరే సంగతి

But, we don't ask for it. He has written a letter to me saying that 'this is the panel I received, what is your kindly advice?'

Sri P Sundarayya · Why should he send it to you? Under what rules, he could sent it?

మిస్టర్ స్పీకర్ ఆయన యిష్టం ఎవరినైనా అడగవచ్చు

Sri D Sanjivayya He can ask Mr. Sundarayya also.

Sri S. B P Pattabhi Rama Rao He has written to me a letter on the following lines

Mr. Speaker There is no rule in the University Code that he need not consult; he may consult or he may not consult– అది వేరే సంగతి

శ్రీ ఎస్ బి పి పట్టాభిరామారావు అదే వారు నన్ను అడిగారు మూడు పేర్లు వచ్చాయి సి ఎడ్వైస్ ఏమిటి అని నన్ను అడిగారు ఈ విధంగా వుంటే బాగుంటుందని సూచించాను వారడిగిన దానికి చెప్పాలికదా ఆ తరువాత వారు ఆ ముగ్గురినికూడా వేయలేదు అవుట్ స్టాండింగ్ పెర్సన్స్‌కోసం మళ్ళీ పేనల్ అడిగాను, అని వారు వ్రాశారు అంతకంటే తెలియదు

మిస్టర్ స్పీకర్ క్యాబినెట్ వేయలేదు మిమ్మల్ని పర్సనల్‌గా అడిగారు మీరు చెప్పారు

Of course it may be inferred that the Education Minister అడిగారనుకోండాం

శ్రీ ఎస్ బి పి పట్టాభిరామారావు అదే కావచ్చు

P Sundarayya ఆ లెటరులో పట్టాభిరామారావుగారికి as an individual or as Pro-Chancellor of Andhra University-అని ఆ రకంగా ఉంటే that is a different matter అలా కాకుండా I have sent this to the Education Minister and he has suggested certain names In spite of the Andhra Government suggesting ('The whole Government', he used there specifically) that

Sri S. B P Pattabhi Rama Rao No, no, Sir

Mr Speaker In spite of the advice of the Government—

Sri P. Sundarayya Exactly, that is the point, Sir. In spite of the advice of the Government (Sri S. B. P. Pattabhi Rama Rao That is true), I rejected, it, he says. What right has the Government to do it?

Sri S. B. P. Pattabhi Rama Rao That exactly proves, Sir, that the Chancellor is acting in his independent capacity.

Sri P Sundarayya It only proves that the Government has given certain advice, which it has no business to give, according to this thing and that thing was hidden from us and it is only partial truth, the whole truth has not come out.

Sri S B P. Pattabhi Rama Rao No, Sir, I am very sory I may tell you, when he has sked, I have given my advice, I never objected to what he has done.

Mr Speaker It is over now ఒక వేరు సెటిల్ అయిన దనేది గవర్నమెంటును అడగలేదనేది కరక్ట్ కాదు That is the end of the matter.

Sri P Sundarayya I am not prepared to accept the note of the Chancellor unless the whole files are out.

Mr. Speaker I am not prepared to request the Chancellor to produce any papers and I have nothing to do with it The Assembly has nothing to do with it ఇప్పుడు ఉన్నదల్లా గవర్నమెంటువారు ఒక మిష్టేకన్ ఇంప్రెషన్ ఇచ్చారన్నారు It is over.

Sri P. Sundarayya We will take it on public platform.

Mr Speaker All right. It is noted.

Sri P. Sundarayya No mistaken impression at all. గవర్నమెంటుకు సంబంధంలేదు అయన ఛాన్సలర్‌గా ఫక్ట్ చేస్తున్నారు ఛాన్సలర్‌గా—

he is free to consult Mr. Pattabhi Rama Rao, Mr Sundarayya, Mr. Baddam Yella Reddy, Mr Shabuddin Ahmed Khan or the Speaker He can consult anybody, he can know information about those gentlemen and pass such orders as he deems fit. Now, in this present letter, he says that he has never passed orders with regard to Sri Gopalaswamy. xxx . .

xxx Expunged as ordered by the hon Speaker

Sri P Sundarayya There is only one point, leave alone the Chancellor or leave alone the Education Minister. Here is the statement of the Chief Minister. మూడురోజుల క్రితం దానిమీద డిస్కషన్ జరిగినప్పుడు — The Chief Minister interrupted me and said 'This everything is so secret that I myself do not know the names, (Interruption) Just listen please. (Sri D. Sanjivaiah let him read what I said) 'I myself do not know, Government has nothing to do with it, xxx . xxx But here is the Chancellor's letter saying that 'I have communicated the names of the panel that came (Not to Sri Pattabhi Rama Rao) to the Education Minister So, when the Education Minister, as Education Minister, knows it (Interruption) for the Chief Minister to say (Interruption) Education Minister is a part of the Government. (Interruption, No, no) What is the use of saying 'no, no' ? Education Minister is a part of the Government

Mr. Speaker So, you are not prepared to accept this letter ?

Sri P Sundarayya That is not the point. My accusation is that the Chief Minister has made a wrong statement (Sri D. Sanjivayya Not at all, Sir, I protest. I never made a wrong statement) purposely to mislead the House When Education Minister is part of the Government, is in possession of all the names and other things, for the Chief Minister to come and say that 'our Government has nothing to do, our Government does not know even the panel of the names' and other things, is highly misleading the House

Sri D Sanjivayya No, no. Not at all. As Mr Sundarayya has put it, he is acting here also as Pro-Chancellor. Probably in his capacity as Pro-Chancellor, he must have been consulted by the Chancellor What is all this ?

Mr. Speaker That is enough.

Sri S B P. Pattabhi Rama Rao He has con-

xxx Expunged as ordered by the hon. Speaker

sulted me—no question of Education Minister or otherwise—he can consult anybody he likes, Sir

Mr. Speaker. It is all right Now, the third reading

The question is

"That the Andhra Pradesh Appropriation Bill, 1961, be read a third time and passed"

The motion was adopted

Sri P Sundarayya demanded a poll and the House divided

Ayes 89, Noes. 24

The motion was adopted

THE ANDHRA PRADESH APPROPRIATION (No 2) BILL, 1961

Sri K Brahmananda Reddy Sir, I beg to move

"That the Andhra Pradesh Appropriation (No 2) Bill, 1961, be read a first time"

Mr Speaker Motion moved.

(pause)

Mr. Speaker The question is

"That the Andhra Pradesh Appropriation (No 2) Bill, be read a first time."

The motion was adopted

Sri K. Brahmananda Reddy Sir, I beg to move.

"That the Andhra Pradesh Appropriation (No 2) Bill, 1961, be read a second time."

Mr Speaker Motion moved.

(pause)

Mr. Speaker The question is

"That the Andhra Pradesh Appropriation (No. 2) Bill, 1961, be read a second time"

The motion was adopted

Clause 2

Mr. Speaker The question is

"That clause 2 do stand part of the Bill"

The motion was adopted

Clause 2 was added to the Bill.

Schedule

Mr. Speaker The question is

"That the Schedule do stand part of the Bill."

The motion was adopted.

Schedule was added to the Bill.

Clause 1

Mr. Speaker The question is

"That clause 1 do stand part of the Bill."

The motion was adopted.

Clause 1 was added to the Bill

Preamble

Mr Speaker The question is

"That Preamble do stand part of the Bill."

The motion was adopted.

Preamble was added to the Bill

Sri K. Brahmananda Reddi Sir, I beg to move

"That the Andhra Pradesh Appropriation (No 2) Bill, 1961, be read a third time. and passed"

Mr Speaker Motion moved.

(Pause)

Mr. Speaker The question is

"That the Andhra Pradesh Appropriation (No 2) Bill, 1961, be read a third time, and passed"

The motion was adopted

Mr Speaker Thanks to you all The Assembly is now adjourned *Sine Die*

The Assembly then adjourned *Sine Die.*

*